TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 149 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, ఏప్రిల్ 30, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# బెయిల్‌మీదున్న జగన్.. బాబును జైల్లో పెట్టడా

## ఐదేళ్లుగా బెయిల్ మీద ఉంటూ అధికారం చలాయింపు
## మద్య నిషేధం పేరున పేదల రక్తం పీల్చిన జగన్
## పిఠాపురం రోడ్‌షోలో పవన్ కళ్యాణ్ విమర్శలు

ఎపిలో వచ్చేది కూటమి ప్రభుత్వమేనని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టినోడు ఎవడు..? ఐదు సంవత్సరాలుగా బెయిల్ మీదున్న వ్యక్తి..! ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఐదేళ్లుగా బెయిల్ మీదున్నాడు. అతడిపై 30 కేసులున్నాయి. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి ఏరులై పారిస్తున్నాడు. రూ.60 ఉండే క్వార్టర్ ఇప్పుడు రూ.200 పలుకుతోంది. రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తూ జనం ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నాడు. అధికారంలోకి రాగానే ఈ విధానాన్ని మార్చేస్తాం. వచ్చేది కూటమి ప్రభుత్వమే' అని పవన్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌పై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ విమర్శలు గుప్పించారు. పిఠాపురం మండలంలో పవన్ రోడ్ షో నిర్వహించారు. చెందుర్తి జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షోకు విశేష స్పందన లభించింది. జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులతో రోడ్ షో పోటెత్తిపోయింది. ఈ రోడ్ షోలో పవన్‌తోపాటు పిఠాపురం టీడీపీ ఇన్‌చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా పాల్గొన్నారు.
- పీపుల్స్ మోటివేషన్, పిఠాపురం

2



# ఎపిలో త్రిముఖ పోరు

- గట్టి పోటీని ఇస్తున్న కాంగ్రెస్
- సీట్లు సంపాదించడమే లక్ష్యంగా బిజెపి




2

ఎపిలో కేవలం టిడిపి, జనసేన,బిజెపిలు కలసి పొత్తులు పెట్టుకోవడం, షర్మిల రాకతో కాంగ్రెస్ పుంజుకోవడంతో ఎవరు ఎవరిని దెబ్బకొడతారన్న ఆందోళన కలుగుతోంది. అధికార వైసిపి గుంభనంగా ఉన్నా..షర్మిల రాకతో ఆ పార్టీనూ కొంద ఆందోళన కనిపిస్తోంది. ఎందుకంటే షర్మిల రాకతో కాంగ్రెస్ కూడా చురుకుగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో త్రిము పోటీ అనివార్యం అయ్యింది. కాంగ్రెస్, వైకాపా, ఎన్‌డిఎ కూటమిలు పోటీ పడబోతున్నాయి. కమ్యూనిస్టుల మద్దుత కారణంగా కాంగ్రెస్ కూడా గట్టి పోటీని ఇస్తోంది. - పీపుల్స్ మోటివేషన్, అమరావతి

# ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో భూములు హాంఫట్

- మన భూములు లాక్కునే దుష్టపన్నాగం
- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కన్నా ఎపి స్కామ్ పెద్దది
- ఐదేళ్లుగా బటన్ నొక్కే నాటకాలతో ప్రజలకు బురిడీ
- ఐదేళ్ల జగన్ పాలనలో ఎపి సర్వనాశనం
- డోన్ సభలో టిడిపి అధినేత చంద్రబాబు నిప్పులు



5

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో జగన్ ప్రభుత్వం భూములు దోచుకునేందుకు కుట్ర పన్నిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మన భూములు మనకు దక్కకుండా సీఎం జగన్ చేస్తారని విరుచుకుపడ్డారు. ప్రజల ఆస్తులు దోచుకునేందుకు కుట్ర పన్నారని విమర్శించారు. నంద్యాల జిల్లాలోని డోన్‌లో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. జే బ్రాండ్స్ రద్దు చేసే బాధ్యత తనదని.. మద్యం ధరలను తగ్గిస్తామని మాటిచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కంటే.. ఏపీ లిక్కర్ స్కాం పెద్దదని ఆరోపించారు. డోన్ గంజాయి మయంమైందన్నారు. జగన్ బటన్ నొక్కుతానని ఐదేళ్లు నాటాకాలాడారని.. ఆయన బటన్ నొక్కితే కంటిపై పడిందని సెటైర్లు గుప్పించారు. లేని గులకరాయి నాటకం రక్తి కట్టిందన్నారు. ఐదేళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏపీ సర్వనాశనమైందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. రైతు కూలీలు దీనావస్థలో ఉన్నారని చెప్పకొచ్చారు. హార్టికల్చర్‌ను నిర్వీర్యం చేశారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. - పీపుల్స్ మోటివేషన్, నంద్యాల

# చంద్రబాబును నమ్మితే అంతే సంగతులు

- కొండచిలువ నోట్లో తలపెట్టడమే
- విలువలు,విశ్వసనీయతేని వ్యక్తి బాబు
- దుష్టచతుష్టయంతో పోరాడుతున్నా
- బాబు గెలిస్తే సంక్షేమ పథకాలు మాయం
- పాన్నూరు సభలో జగన్ హెచ్చరిక

5



# ప్రజల్లో గందరగోళం వల్ల మాకు మేలు

- న్యూస్ 24 చానెల్ సర్వేతో తేలింది
- బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ట్వీట్



హైదరాబాద్, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):

లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే పలు సర్వేలు ప్రకటిస్తున్నాయి. తాజాగా న్యూస్ 24 చానెల్ సర్వే వివరాలు వెల్లడి అయ్యాయి. ఈ సర్వేలో బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి, అతి పెద్ద పార్టీగా అవతరించబోతుందని తేలినట్లు ఆ న్యూస్ చానెల్ ప్రకటించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. బడా భాయ్ మోదీ.. ఛోటా భాయ్ రేవంత్ మధ్య తెలంగాణలో తీవ్ర గందరగోళం నెలకొందని న్యూస్ 24 సర్వే వెల్లడించినట్లు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని అంచనా వేస్తున్నారు. న్యూస్ 24 చానెల్ సర్వే ప్రకారం బీఆర్ఎస్‌కు 8 సీట్లు వస్తాయని తేలింది. అయితే ఈ 8 సీట్ల నుంచి 13, 14 గెలిచేందుకు కష్టపడుదాం అని పార్టీ కేడర్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. న్యూస్ 24 చానెల్ సర్వే ప్రకారం.. బీఆర్ఎస్‌కు 8, కాంగ్రెస్‌కు 2, బీజేపీకి 6, ఎంఐఎం ఒక స్థానంలో గెలుపొందే అవకాశం ఉందని తెలిపింది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోతుందని న్యూస్ 24 చానెల్ చెప్పింది. అదే జరిగింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# మోడీ నామ జపంతోనే ఎన్నికల ప్రచారం!

మోడీ నామ జపంతో ఎన్నికల ప్రచారం సాగుతోంది. మళ్లీ మోడీ రావాలన్న ఏకైక నినాదంతో బిజెపి ముందుకు వెళుతోంది. పదేళ్లో అనేకానేక సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటికి సమాధానం లేదు. మరనో ఐదేళ్లు అధికారం అప్పగిస్తే ఏం చేస్తారో కూడా హామీ లేదు. ఇకపోతే కాంగ్రెస్ మేనిఫెస్టోను, కాంగ్రెస్ ప్రతిపాదించిన హామీలను విమర్శిస్తున్న బిజెపి ఇందులో ఎదురుదాడి చేసే ప్రయత్నాలు తప్ప ప్రజలకు బలమైన హామీ ఇవ్వడం లేదు. ప్రధానంగా జివిస్టీ, ఉద్యోగాల కల్పన, గ్యాస్, తదితర అంశాలపై సూటిగా సమాధానం చెపపడం లేదు. ఎంతసేపు అయోధ్య, ఆర్టికల్ 370 తొలగింపు వంటి వాటినే బిజెపి ప్రధానంగా ప్రస్తావిస్తోంది.కొద్ది ఏళ్ళ క్రితం వరకు తమది 'విలక్షణమైన పార్టీ' అని బిజెపి నేతలు గర్వంగా చెప్పుకొనేవారు. మిగిలిన పార్టీలు వ్యక్తుల చుట్టూ తిరుగుతూ ఉంటె బిజెపి మాత్రం విధానాలు, దేశ భవిష్యత్, ప్రజల శ్రేయస్సు ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటుండేది. వ్యక్తులు ఎంతటి గొప్పవారైనప్పటికీ వారికి కొన్ని పరిమితులు ఉండేవి. కానీ మోడీ వచ్చాక ఆయన చెప్పిందే పార్టీలో ఓకే అన్న విధంగా తాయరయ్యింది.బిజెపిలో వాజపేయి, అద్వానీ తిరుగులేని నేతలుగా ఉన్న సమయంలో కూడా అంతర్గతంగా కీలక అంశాలపై గంభీరమైన వాదోపవాదాలు జరుగుతూ ఉండెడివి.వారిద్దరూ ప్రతిపాదించిన అంశాలను సైతం కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమ వాదనలు వినిపించుకో గలిగేవారు. కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి కనిపించడం లేదు. ఈ ఎన్నికలు కేవలం మోడీని మూడోసారి ప్రధానిగా ఎన్నుకునేం దుకు మాత్రమే జరుగుతున్నాయి. అంతకు ముందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంలేదన్న చందంగా బిజెపి ప్రచారం సాగుతోంది. టూ పరోక్షంగా సంకేతాలిచ్చారు. కర్నాటకలో ఆరు గ్యారంటీలు ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 'మోడీ గ్యారంటీ' అంటూ బిజెపి ప్రచారం చేపట్టింది. ఈ ఎన్నికలలో 400 సీట్లతో తిరుగులేని విజయం సాధించాలని బిజెపి పట్టుదలతో కృషి చేస్తున్నట్లుంది. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కీలక అంశాలను ప్రస్తావించకుండా కేవలం మోడీ నాయకత్వం తిరుగులేదని చూపుతూ అవతార పురుషుడిగా కీర్తిస్తున్నారు. ఎమర్జెన్సీ సమయంలో 'ఇందిర ఇండియా- ఇండియా ఇందిర' అని పేర్కొనడం ద్వారా అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత్ బారువా రాజకీయాలలో వ్యక్తి ఆరాధనను పరాకాష్ఠకు తీసుకెళ్లారు. కానీ నేడు పరిస్థితులు అంతకన్నా దారుణంగా మారుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలకు బిజెపి విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక 'సంకల్ప్ పత్ర' అందుకు అద్దం పడుతుంది. ఇందులో కేవలం మోడీని పొగడడం తప్ప మరోటి కానరావడం లేదు. కాంగ్రెస్ హామీలను ప్రస్తావించడం లేదు. వారికన్నా బెటర్‌గా చేస్తామని చెప్పడం లేదు. కేవలం మోడీ..మోడీ..మోడీ అన్న నామ జపంతో ఎన్నిలకను ముగించాలని చూస్తున్నారు. బిజెపి ఎన్నికల ప్రణాళికలను సైతం 'మోడీ గ్యారంటీలు'గా పేర్కొంటున్నారు. మోడీ సైతం ఇది మోడీ గ్యారెంటీ అని ప్రచారం చేసుకుంటున్నారు. పార్టీలో అంతా ఆయనను ఓ గొప్ప నేతగా పేర్కొనడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ స్వయంగా ఆయన కూడా 'మోడీ ఉన్నారు కాబట్టి దేశం అభివృద్ధి చెందుతుంది. దేశం భద్రంగా ఉంది. ప్రజలు సంతోషంగా ఉన్నారు' అన్నట్టు మాట్లాడుతున్నారు. తమ పార్టీ, ప్రభుత్వం కాకుండా తాను ప్రజలకు భరోసా అన్నట్లుగా వ్యవహరి స్తున్నారు. పార్టీకి అతీతమైన నేత గా చెప్పుకొనే ధోరణి ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహాస్యం చేస్తున్నట్లే కాగలదు. ఎన్నికల ప్రణాళికలో నిర్దుష్టమైన హామీలు, కార్యప్రణాళికలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేయలేదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతుల ఆందోళనలు, చైనా నుండి ఎదురవుతున్న ఆర్థిక దురాక్రమణలు వంటి తీవ్రమైన అంశాలను ప్రస్తావించే సాహసం చేయలేదు. కేవలం పక్షం రోజుల ముందు నియమించిన ఎన్నికల ప్రణాళిక కమిటీ ఓ ఎన్నికల ప్రసంగం మాదిరిగా 'సంకల్ప్ పత్ర'ను తయారు చేసినట్లు కనిపిస్తుంది. ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా, మరింత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరే విధంగా అమలు పరుస్తామని, పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపడతామని, ఆయుధాలను దిగుమతి చేసుకొనే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకెడుతున్నామని.. ఇటువంటి కొన్ని అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వీటితో పాటు ఒకే దేశం ఒకే ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి అంశాలను కీలకంగా ప్రస్తావించారు. ఆర్టికల్ 370 రద్దు కావడం, అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తి కావడంతో గత దశాబ్దాలుగా బిజెపి ఎన్నికల ప్రణాళికలలో కనిపించే ఈ అంశాలు ఇప్పుడు ప్రస్తావించాల్సిన అవసరం ఏర్పడలేదు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలు మెరుగన్నట్లు పేర్కొనడం మినహా ఆ ప్రాంత సమస్యలను ప్రస్తావించలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో అక్రమ వలసలను అరికట్టేందుకు జాతీయ పౌరసత్వ రిజిస్టర్ తయారు చేస్తామని 2019లో చేసిన హామీ గురించి ఇప్పుడు కనీసం ప్రస్తావించలేదు. ఈ విషయమై మాట్లాడేందుకు కూడా బిజెపి నేతలు ఎవ్వరూ సిద్ధపడటం లేదు. పైగా, ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలలో 'శాంతియుత పరిస్థితులు నెలకొల్పడం', రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలు పరిష్కరించడం, సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని దశలవారీగా ఉపసంహరించడం వంటి కొత్త అంశాలను ప్రస్తావించారు. 2019 ఎన్నికల ప్రణాళికలో 2022 నాటికి రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. తాజా ఎన్నికల ప్రణాళికలో కనీసం ఆ అంశాన్ని ప్రస్తా వించనేలేదు. గత రెండు, మూడేళ్ళుగా రైతుల ఆదాయం గురించి బిజెపి నేతలు ఎవ్వరూ మాట్లాడటం లేదు. కనీసం వారి ఆదాయం ఏమేరకు పెరిగిందో కూడా చెప్పే ప్రయత్నం చేయడం లేదు. వీలయినంతగా వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర పెంచుతామని స్పష్టతలేని హామీ ఇవ్వడం మినహా, రైతులు చేస్తున్న ఆందోళనల గురించి స్పందన కనిపించడం లేదు. ఈ క్రమంలో ప్రజలు పదేళ్లుగా మోడీని నమ్మారు. ఇప్పుడు కూడా నమ్మితే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా అన్నది బిజెపి నేతలు చెప్ఆపలి.

# ప్రాంతీయ పార్టీల మనుగడపై బిజెపి దెబ్బ

- ఇడి, సిబిఐ వేధింపులతో దెబ్బతీసే యత్నం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

ఎట్టకేలకు బిజెపి కోరుకున్నట్లుగా అరవింద్ కేజ్రీవాల్ ఆయన పరివారం జైలుకు వెళ్లింది. హేమంత్ సోరేన్ కూడా జైలులోనే ఉన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేసీ కవిత కూడా జైలులోలనే ఉన్నారు. మొత్తంగా ప్రాంతీయ పార్టీల నేతలను భయపటెటడం ద్వారా బిజెపి దేశంలో బలమైన రాజకీయ పార్టీగా తిరుగులేకుండా చేసుకోవడం కోసం ఎత్తులు వేస్తోంది. బిజెపి మళ్లీ అధికారం లోకి వస్తే మరింతగా వేదింపులు తప్పవన్న బయం కూడా ఉంది. దీంతో ప్రాంతీయ పార్టీలకు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ్ ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ పార్టీల్లో అధికారంలో ఉన్న వైసీపీ రెండోసారి ఎన్నికల్లోనే సంకట పరిస్థితిలో పడింది. తెలుగుదేశంతో రాజకీయంగా పోరాడే బదులు ఎన్నికల సమయంలో కేసులు మోపడమే వైసీపీ అత్మరక్షణలో పడిందనడానికి నిదర్శనం. నిజానికి అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల తర్వాత ఎన్ని ప్రాంతీయ పార్టీలు ఉంటాయో, ఎన్ని మిగిలిపోతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

# బెయిల్‌మీదున్న జగన్..బాబును జైల్లో పెట్టడా

- ఐదేళ్లుగా బెయిల్ మీద ఉంటూ అధికారం చలాయింపు
- మద్య నిషేధం పేరున పేదల రక్తం పీల్చిన జగన్
- పిఠాపురం రోడ్‌షోలో పవన్ కళ్యాణ్ విమర్శలు

**పిఠాపురం, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

ఎపిలో వచ్చేది కూటమి ప్రభుత్వమేనని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టినోడు ఎవడు..? ఐదు సంవత్సరాలుగా బెయిల్ మీదున్న వ్యక్తి..! ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఐదేళ్లుగా బెయిల్ మీదున్నాడు. అతడిపై 30 కేసులున్నాయి. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి ఏరులై పారిస్తున్నాడు. రూ.60 ఉండే క్వార్టర్ ఇప్పుడు రూ.200 పలుకుతోంది. రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తూ జనం ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నాడు. అధికారంలోకి రాగానే ఈ విధానాన్ని మార్చేస్తాం. వచ్చేది కూటమి ప్రభుత్వమే' అని పవన్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌పై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ విమర్శలు గుప్పించారు. పిఠాపురం మండలంలో పవన్ రోడ్ షో నిర్వహించారు. చెందుర్తి జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షోకు విశేష స్పందన లభించింది. జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులతో రోడ్ షో పోటెత్తిపోయింది. ఈ రోడ్ షోలో పవన్‌తోపాటు పిఠాపురం టీడీపీ ఇన్‌చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా పాల్గొన్నారు. రోడ్ షోలో పవన్ మాట్లాడుతూ.. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు టీడీపీ శ్రేణుల వేదన ఏంటో తనకు అర్థమైందని అన్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు వారి బాధను నేరుగా తనతో పంచుకోకపోయినా వారి మనసులో బాధను అర్థం చేసుకుని, నేరుగా రాజమండ్రి జైలుకు వెళ్లి చంద్రబాబుకు మద్దతు తెలిపానని చెప్పారు. అందరూ భయపడుతున్న రోజుల్లో తాను వెళ్లి చంద్రబాబును కలిశానని గుర్తుచేశారు. పవన్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లో.. 'నాలుగు దశాబ్దాల పాటు పార్టీని నడిపిన వ్యక్తి. వర్మ గారి లాంటి బలమైన నాయకులు ఉన్న పార్టీ. నాలుగు దశాబ్దాలుగా బలమైన కార్యకర్తలు, తెలుగు మహిళలు ఉన్న పార్టీ. రాష్ట్రానికి సేవలు చేసిన పార్టీ టీడీపీయే. ప్రతి పార్టీ పాలనలో తప్పొప్పులు, విభేదాలు ఉంటాయి. అవన్నీ ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కరించుకోవాలి. కానీ చంద్రబాబు లాంటి నాయకుడిని తీసుకెళ్లి 53 రోజులు జైల్లో కూర్చోబెట్టారు' అని ఆవేదన వ్యక్తంచేశారు. 'అడగనిదే అమ్మయినా పెట్టదంటారు. అందుకే టీడీపీ కార్యకర్తలను, జనసేన మద్దతుదారులను, బీజేపీ శ్రేణులను అడుగుతున్నా. నేను పిఠాపురం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా. నాకు మీ విలువైన ఓటును గాజు గ్లాసు గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించండి. పిఠాపురంలో వర్మ గారి సహకారం మరువలేనిది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా ఇద్దరం కలిసి పరిష్కరిస్తాం. క్షత్రియ కోటాలో వర్మ గారికి ఎమ్మెల్సీ ఇస్తామని చంద్రబాబు చెప్పారు. ఆ దిశగా నేను కూడా కృషి చేస్తా' అని పవన్ కళ్యాణ్ చెప్పారు.



# ఎపిలో త్రిముఖ పోరు

- గట్టి పోటీని ఇస్తున్న కాంగ్రెస్
- సీట్లు సంపాదించడమే లక్ష్యంగా బిజెపి

**అమరావతి, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**


ఎపిలో కేవలం టిడిపి, జనసేన,బిజెపిలు కలసి పొత్తులు పెట్టుకోవడం, షర్మిల రాకతో కాంగ్రెస్ పుంజుకోవడంతొ ఎవరు ఎవరిని దెబ్బకొడతారన్న ఆందోళన కలుగుతోంది. అధికార వైసిపి గుంభనంగా ఉన్నా..షర్మిల రాకతో ఆ పార్టీనూ కొంద ఆందోళన కనిపిస్తోంది. ఎందుకంటే షర్మిల రాకతో కాంగ్రెస్ కూడా చురుకుగా మారింది. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో త్రిము పోటీ అనివార్యం అయ్యింది. కాంగ్రెస్, వైకాపా, ఎన్‌డిఎ కూటమిలు పోటీ పడబోతున్నాయి. కమ్యూనిస్టుల మద్దుత కారణంగా కాంగ్రెస్ కూడా గట్టి పోటీని ఇస్తోంది. ఏపీలో పొత్తులతోనే బీజేపీ రాజకీయాలను నెరుపుతోంది. పార్లమెంటులో కొన్నయినా సీట్లు గెలవాలన్నది ఆ పార్టీ లక్ష్యంగా ఉంది. మిగిలిన రాష్ట్రాల మాదిరిగా ఏపీలో కనీస స్థాయిలో పార్టీ పుంజుకోవడం లేదు. దీనికి కారణం పొత్తులేనని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. పొత్తు ఉన్నప్పుడు ఒకటి, రెండు స్థానాల్లో విజయం సాధించడం.. లేకపోతే కనీస స్థాయిలో ఓట్లు, సీట్లు సాధించలేని పరిస్థితిలో పార్టీ ఉండడం పట్ల అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రధాన పార్టీలు నుంచి కీలమైన వ్యక్తులను పార్టీలోకి తీసుకురావడంతోపాటు ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉత్తమమమని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం భావించింది. ఈ క్రమంలో సీట్ల కోసం క్షేత్రస్థాయిలో గట్టిగా పని చేసేందుకు అవకాశముంటుందని చెబుతున్నారు. ఆ దిశగా ఇప్పుడు బీజేపీ చర్యలను ముమ్మరం చేసినట్టు చెబుతున్నారు. టీడీపీ, జనసేనతో పొత్తు కారణంగా కొన్ని ఎంపి సీట్లు సాధించవచ్చని బీజేపీలో కొంత మంది నేతలు బలంగా విశ్వసిస్తూ వచ్చారు. ఇప్పటికే కీలక అభ్యర్థులను పోటీలో దింపేందుకు అనుగుణంగా ఆ పార్టీ దృష్టి సారించింది. ప్రధాన పార్టీలు నుంచి బీజేపీలోకి వచ్చే వారిపైనా నాయకులు దృష్టి సారించారు. ఇతర పార్టీల్లోని ముఖ్య నాయకులను ఆహ్వానించడం ద్వారా స్థానికంగా కొంత బలోపేతం కావచ్చని పార్టీ నాయకత్వం భావిస్తోంది. బీజేపీ తాజాగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో వ్యతిరేకంగా ఉండడంతో వీరి ఆలోచన ఎలా ఉండబోతుందన్న దానిపైనా ఆసక్తి నెలకొంది. ఇప్పటినుంచే 2029 నాటికి రోడ్ మ్యాప్ వేయాలన్నది వారి మొదటి లక్ష్యం. ఏపీలో గెలిచే సీట్లుపై బీజేపీ లెక్కలు వేసుకుంటోంది.

# ఎండల తీవ్రత్తతో జనంలో ఆందోళన

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. మధ్యాహ్ననికే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. ఎండలతో జనం జంకుతున్నారు. మరో వైపు రాగల ఐదురోజుల్లోనూ వేడి, తేమ వాతావరణ పరిస్థితులు ఉంటాయని.. అదే సమయంలో వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగానే నమోదయ్యాయి. ఆదివారం నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది. ఆ తర్వాత అశ్వాపురం (కొత్తగూడెం) 45.3, మంగపేట (ములుగు) 45.3, తిమ్మాపూర్ (నల్గొండ) 45.2, కొత్తపల్లి గోరి (భూపాలపల్లి) 45.2, ధర్మవరం (ములుగు) 45.2, ఇబ్రహీంపేట (నల్గొండ) 45.1, అలుబాక-జెడ్ (ములుగు) 45.1, పానగల్ (వనపర్తి) 45.1, మాటూర్ (నల్గొండ) 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ విభాగం వివరించింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాలలో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

# అశ్రునయనాల మధ్యన టిడిపి జిల్లా ఉపాధ్యక్షునికి అంతిమ వీడ్కోలు






**బేతంచర్ల, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

బేతంచర్ల పట్టణానికి చెందిన టిడిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర రెడ్డి శనివారం గుండెపోటుతో హైదరాబాద్ లో మృతి చెందాడు. ఆయన మృతికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, టిడిపి యువ నాయకురాలు కోట్ల చిత్రమ్మ,డోన్ టిడిపి అభ్యర్థి కేంద్రమాజి మంత్రివర్యులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, గౌరు వెంకటరెడ్డి ,కోట్ల రాఘవేంద్ర రెడ్డి,కోట్ల గిరిధర్ రెడ్డి, బుగ్గన సంజీవ రెడ్డి తదితరులు ఆయన భౌతికకాయనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పోలూరు వెంకటేశ్వర రెడ్డి ఆకస్మిక మరణం పార్టీకి తీరనిలోటని, మండలంలో టిడిపి పార్టీకి, టిడిపి నాయకులు కొండంత అండగా నిలుస్తూ కష్ట సమయంలో కూడా పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అలాంటి నాయకుడు మృతి దురదృష్టకరమని అన్నారు. భార్య పద్మావతి కుమారులు పోలూరు కేదార్ నాథ్ చౌదరి, చైతన్య చౌదరిలతో పాటు సోదరులు పోలూరు శ్రీనివాసరెడ్డి,పోలూరు రాఘవ రెడ్డిలకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అనంతరం మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య, షెక్షవాలి చౌదరి,ఉన్నాం చంద్రశేఖర్, తిరుమలేష్ చౌదరి, బీమేశ్వర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు జాకీరుల్లా బేగ్ లతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు ,కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన భౌతికకాయాన్ని వందలాది మంది నాయకులు కార్యకర్తలు అశ్రునయనాల మధ్యన కన్నీటి వీడ్కోలు తో అంత్యక్రియలు నిర్వహించారు.

## విజయోత్సవ ర్యాలీని తలపించిన ఎన్నికల ప్రచార ర్యాలీ





- **ప్రజలకు అందుబాటులో ఉన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి కి బ్రహ్మరథం పట్టిన ప్రజలు**

**హాలహర్వి, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

అశేష జనవాహిని నడుమ ఎన్నికల ప్రచారంలో బుసినే విరుపాక్షి మాట్లాడుతూ ఎన్నికల అప్పుడే వచ్చే నాయకులు కావాలా ?? ఎల్లప్పుడూ మీతోనే ఉంటూ మీలో ఒకరిగా ఉంటూ మీకు సేవ చేసే బుసినే విరుపాక్షి కావాలా అని ప్రజలను అభ్యర్థించిన బుసినే విరుపాక్షి పిల్లల చదువులు వారి భవిష్యత్తు కోసం.. సిఎం జగనన్న ఆలోచించినట్టు మరెవరూ చేయలేదు అన్న బుసినే విరుపాక్షి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేసి మీకు మంచి జరిగి ఉంటే నాకు అండగా నిలబడండి అని ధైర్యం ఉన్న నాయకుడు సిఎం జగనన్న అని విరుపాక్షి అన్నారు. పేదవాడు బ్రతకాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవాలని అన విరుపాక్షి పేదవాడి భవిష్యత్తు బాగుండాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవాలి అన్న విరుపాక్షి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కొత్తగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎంపీ గోరంట్ల మాధవ్, జిల్లా జేసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి, వైకుంఠం మల్లికార్జున చౌదరి, కురువ నేత శశికళ, హాలహార్వి మండల వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, మండల కన్వీనర్,మండల కో కన్వీనర్, మండల జెడ్పిటిసి, మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్షన్ మెంబర్, జెసీఎస్ మండల కన్వీనర్, హాలహార్వి మండల యూత్, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ మెంబర్లు, వార్డు మెంబర్లు, సింగల్ విండో చైర్మన్లు, వ్యవసాయ కమిటీ అడ్వైజర్లు, ప్రతి పదవిలో ఉన్న నాయకులు, పార్టీ అనుబంధ విభాగాలు కార్యకర్తలు, వైఎస్ఆర్సీపీ కుటుంబం పెద్ద ఎత్తున పాల్గొని మన ప్రియతమ నాయకుడు బుసినే విరుపాక్షి ఘన విజయం కోసం ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజుకు ప్రజల నుంచి విశేష స్పందన







- **ప్రచారాలకు బ్రహ్మరథం పడుతున్న పబ్లిక్**
- **ప్రసంగాల్లో స్వరం పెంచిన నాగరాజు**

**కర్నూలు, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజుకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.. ఎన్నికల ప్రచారాల్లో భాగంగా ఏ ప్రాంతానికి వెళ్లిన పబ్లిక్ బ్రహ్మరథం పడుతున్నారు..ఓ పక్క పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ అభ్యర్థులతో కలిసి విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్న నాగరాజు.. మరో పక్క ప్రత్యేకంగా గ్రామాలలో గడప గడప పర్యటిస్తూ పల్లె ప్రజల మద్దతును కోరుతున్నారు.. ఓ సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు ప్రజా సమస్యల గురించి తెలుసని, తనను ఎంపీ గా గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తూ భరోసా కలిపిస్తున్నారు...ఎంపీగా గెలిచిన తరవాత జిల్లాకు చేసే అభివృద్ధి కార్యక్రమాల వివరిస్తూ తనను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.. ఇక ప్రచారాల్లో సైతం స్వరం పెంచుతున్న నాగరాజు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాల పై తనదైన శైలిలో విరుచుకుపడుతున్నారు.. మరో వైపు ఎంపీ అభ్యర్థి నాగరాజు నిత్యం ప్రజల మధ్యనే ఉంటుండంతో కార్యకర్తలలో నూతన ఉత్సాహం కనబడుతుంది..

## వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు



**ఓర్వకల్లు, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్) :**

ఓర్వకల్ పట్టణానికి చెందిన వైసిపి కార్యకర్తలు బోయ రమేష్ , స్వాములు , రాజేష్ ,అరవింద్, భాను ప్రకాష్ తో పాటు పలువురు మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి గౌరు దంపతులు పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గౌరు దంపతులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో ఓర్వకల్లు మండలం అభివృద్ధి చెందిందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఓర్వకల్లు మండలంలో పారిశ్రామిక అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంభూపాల్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, శ్రీరాములు ,శోభన్, రాజు ,సంజీవ, సంపత్ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి, అమృత తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి 30 కుటుంబాలు వలసలు

- **అలారు దీన్నే గ్రామంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక**



**దేవనకొండ, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా దేవనకొండ మండల పరిధిలోని అలారు దీన్నే గ్రామంలో ఆలూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ తనయుడు యువనేత శ్రీ గిరిమల్లేష్ గౌడ ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకుడు, దాదాపు 30 కుటుంబాలు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. యువనేత గిరిమల్లేష్ గౌడ టీడీపీ కండవలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మండల కన్వీనర్ విజయ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బుజ్జమ్మ, అలారుదీన్నే, టిడిపి నాయకులు మల్లయ్య రామారావ్ నాయుడు గచ్చు సుధాకర్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కిటకిటలాడుతున్న ప్రజా గళం కార్యక్రమం



**నందికొట్కూరు, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

స్థానిక నందికొట్కూరు పట్టణంలోనీ పటేల్ సెంటర్ లో ఏర్పాటుచేసిన ప్రజాగలం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మరియు గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో యువత ఉపాధి అవకాశాలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి నంద్యాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య, మాండ్ర లింగారెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## పాలకొలను చింతలపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన గౌరు చరిత రెడ్డి





**ఓర్వకల్లు, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

ఓర్వకల్లు మండలం పాలకొలను చింతలపల్లి, హెచ్ కొట్టాల గ్రామాలలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి సోమవారం పర్యటించారు. గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయకులు

- కరోనా సమయంలో భారతదేశాని ఆరోగ్యదేశంగా ఉంచిన ప్రధాని నరేంద్ర మోడీ
- నాగర్ కర్నూల్ ఎంపీ, అభ్యర్థిభరత్ ప్రసాదును గెలిపించండి
- శక్తి కేంద్ర ఇన్చార్జి భగవంతు యాదవ్, బూత్ అధ్యక్షుడు నరేష్



**పెబ్బేరు, 29 ఏప్రిల్ (పీపుల్స్ మోటివేషన్):**

పెబ్బేరు మండల పరిధిలొ కొత్త సూగురు గ్రామంలో బూత్ నెంబర్ 215 భూత అధ్యక్షుడు నరేష్,ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనతా పార్టీ బలపరిచిన నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్,కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం లో భాగంగా గ్రామ ప్రజలను కోరడం జరిగింది. ఈ సందర్భంగా పెబ్బేర్ రూరల్ మాజీ మండల అధ్యక్షుడు శక్తి కేంద్ర ఇన్చార్జి భగవంతుయాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు భారతదేశంలో 500 సంవత్సరాల అయోధ్యలో రామ మందిరం నిర్మాణం చేయడం 150 కోట్ల భారత ప్రజల కల నెరవేరిందని ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని కరోనా టైంలో భారతదేశాన్ని ఆరోగ్య భారత దేశముగా ప్రత్యేక శ్రద్ధతో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ,ఈ దేశాన్ని కరోనా మహమ్మారి నుండికాపాడారని ప్రజలు విశ్వసిస్తున్నారు తప్పకుండా భారత ప్రధానిగా నరేంద్ర మోడీని గెలిపించుకుంటామని ప్రజలు కోరుతున్నారు దేశంలో నిరుపేదలకు ఉచితరేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారని తప్పకుండా భారతీయ జనతా పార్టీకి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భరత్ ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో 215 బూతు లోబిజెపి కార్యకర్తలు మహేందర్ వంశీ కేజీ ఈశ్వర్ సాయి కె ఈశ్వర్ హరీష్ వెంకటేష్ వంశీ శివ సాయి శంకరయ్య లోకేష్ గురు ప్రసాద్ మహేష్ ప్రవీణ్ భాస్కర్ చందు పాల్గొన్నారు.

# మత సామరస్యాన్ని కాపాడేది ఒక్క తెలుగుదేశం పార్టీనే






- వైసిపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టింది
- టీడీపీ హయాంలో ముస్లిం మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది
- రాష్ట్ర అభివృద్ధి కోసమే బీజేపీ తో పొత్తు
- రాష్ట్రం అబివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి..
- పాల్గొన్న కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, ఎమ్మిగనూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి జయ నాగేశ్వర రెడ్డి

**కర్నూలు, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడేది తెలుగుదేశం పార్టీనేనని కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు టౌన్ లో టీడీపీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తక్ అహమ్మద్ అధ్యక్షతన నిర్వహించిన ముస్లిం పిలుపు టిడిపి గెలుపు కార్యక్రమంలో ఎమ్మిగనూరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి జయ నాగేశ్వర రెడ్డితో కలిసి నాగరాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసమే టీడీపీ బీజేపీ తో పెట్టుకుందని స్పష్టం చేశారు..ఇక టీడీపీ హయాంలో ముస్లిం మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి వారి అభివృద్ధికి కృషి చేసిందని.. వైసీపీ ప్రభుత్వం మాత్రం ముస్లిం సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు..ఇక ఐదేళ్ల జగన్ రాక్షస పాలనతో ప్రజలు విసుగు చెందారని.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని నాగరాజు స్పష్టం చేశారు.

## అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం.. కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్





- టిడిపిలో చేరిన వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, పలు ప్రాంతాల మహిళలు, యువకులు

**కర్నూలు, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తాము ముందుకు వెళతామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని వెలుగు ఎమ్మార్పీఎస్ మరియు మహిళా భద్రత వ్యవస్థాపక అధ్యక్షుడు, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణతో పాటు 45, 46వ వార్డులకు చెందిన మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం 14వ వార్డుకు చెందిన యువకులు శ్రీనివాసులు, రాజేష్, మురళి, చైతన్య, చిత్తారి వీధికి చెందిన శ్రీదేవి, మణి, 12వ వార్డుకు చెందిన అఫ్రోజ్, మెహబూబ్ బాషా, తాహిద్, షాహిద్, ఆరిఫ్, 45వ వార్డుకు చెందిన యువకులు మహేష్ శంకర్, మని వైసీపీ నుండి, తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్ల పాటు ప్రజలకు సరైన పరిపాలన అందలేదన్నారు. ప్రజల కష్టాలు తీరి సంక్షేమం, అభివృద్ధి అందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు నాయుడును సీఎం చేసుకున్నప్పుడే ఏపీకి భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. పేదలకు ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. మళ్లీ అలాంటి పాలన రావాలంటే ప్రజలందరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇక కర్నూల్లో ప్రజలకు మంచి చేసేందుకే తాను రాజకీయాల్లో ఉన్నట్లు టి.జి భరత్ తెలిపారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ తన విజయం కోసం కృషి చేయాలన్నారు. ఆ తర్వాత ఐదేళ్ల పాటు ప్రజలకు మంచి పాలన అందించే బాధ్యత తాను తీసుకుంటానని టి.జి భరత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అబ్బాస్, రామాంజనేయులు, విజయలక్ష్మి, వెలుగు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామంజి, జమ్మన్న, శివ, జనార్ధన్, సందీప్, శేఖర్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు

- సీబీఐ దర్యాప్తుపై స్టే కోరిన మమత ప్రభుత్వం
- వ్యక్తుల ప్రయోజనాల కోసం కోర్టులను ఆశ్రయిస్తారా
- తీవ్రంగా మందలించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మందలించింది. వ్యక్తుల ప్రయోజనాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఎలా ఆశ్రయిస్తుందని ప్రశ్నించింది. సందేశ్‌ఖాలీ అంశంలో సీబీఐ దర్యాప్తుపై స్టే ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవయ్, జస్టిస్ సందీప్‌మెహతా నేతృత్వంలోని బెంచ్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. దీనిపై పశ్చిమబెంగాల్ తరపున హాజరైన న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 'ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో స్పందించాం. నాడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. ఎటువంటి మార్గదర్శకాలు జారీ చేయకుండానే సీబీఐ దర్యాప్తునకు సహకరించాలని పేర్కొంది' అని తెలిపారు. దీనిపై సుప్రీం స్పందిస్తూ.. హైకోర్టు వ్యాఖ్యలతో బాధపడితే రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించాలని కోరవచ్చని న్యాయస్థానం సూచించింది. అనంతరం వేసవి సెలవుల తర్వాత వాదనలు వింటామని పేర్కొంది. ప్రస్తుతం సందేశ్‌ఖాలీలో ఈడీపై దాడి కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అక్రమంగా వ్యవసాయ భూములను ఆక్రమించుకొని చేపల చెరువులుగా మారుస్తుండటం, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన ఘటనలపై కూడా విచారణ చేస్తోంది. రేషన్ బియ్యం కుంభకోణం' కేసులో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే. నాటినుంచి షాజహాన్ కనిపించకుండా పోయారు. ఆయన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సందేశ్‌ఖాలీ ప్రాంత ప్రజలు హింసాత్మక నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో షాజహాన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ స్థానిక మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది. తీవ్ర వివాదాస్పదంగా మారిన ఈ కేసును హైకోర్టు తీవ్రంగా పరిగణించడంతో చివరకు ఫిబ్రవరి 29న షాజహాన్ ను పోలీసులు అరెస్టు చేశారు.

## రఫాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

- 15 మంది మృతి, పలువురికి గాయాలు?

**రఫా, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

గతేడాది అక్టోబర్ లో మొదలైన ఇజ్రాయెల్ - హమాస్ మధ్య యుద్ధం ఆగడం లేదు. తాజాగా.. ఇజ్రాయెల్ వైమానిక దళాలు గాజాలోని రఫా నగరంలో మూడు ఇళ్లపై దాడులకు పాల్పడ్డాయి. ఈ దాడుల్లో 13 మంది మరణించగా.. కొందరు గాయపడినట్లు అక్కడి వైద్యులు వెల్లడించారు. హమాస్ మాత్రం ఈ దాడుల్లో 15మంది మరణించినట్లు మీడియాకు తెలిపింది. ఇజ్రాయెల్ జరిపే దాడుల నుంచి తప్పించుకునేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు రఫాలో తలదాచుకుంటున్నారు. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణకు సంబంధించి ఈజిప్ట్ ఆతిథ్యం ఇచ్చిన హమాస్ నాయకులతో చర్చలు జరిగే అవకాశం ఉన్న సమయంలో ఈ బాంబు దాడి జరిగింది. హమాస్ ను నిర్మూలించేందుకు ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంలో ఇప్పటి వరకూ 34 వేలమందికి పైగా పాలస్తీనా పౌరులు మరణించారు. వీరిలో 70 శాతం మంది వృద్ధులు, పౌరులతో పాటు 90 మందికి పైగా జర్నలిస్టులు ఉన్నారు. ఉన్నారు. 23 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఖలీల్ అల్-హయా నేతృత్వంలోని హమాస్ అధికారులు కాల్పుల విరమణ ప్రతిపాదనపై చర్చిస్తారని, ఇందులో ఖతార్, ఈజిప్ట్ మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నాయని హమాస్ అధికారులు చెబుతున్నారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

మంగళవారం । ఏప్రిల్ । 30 । 2024

జనరల్ న్యూస్ 05

# చంద్రబాబును నమ్మితే అంతే సంగతులు

- కొండచిలువ నోట్లో తలపెట్టడమే
- విలువలు,విశ్వసనీయతేని వ్యక్తి బాబు
- దుష్టచతుష్టయంతో పోరాడుతున్నా
- బాబు గెలిస్తే సంక్షేమ పథకాలు మాయం
- పొన్నూరు సభలో జగన్ హెచ్చరిక

**గుంటూరు, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు ఎలాంటివాడో చెప్పడానికి 2014 కూటమి మేనిఫెస్టో సరిపోతుందని మండిపడ్డారు. విలువలు, విశ్వసనీయత లేని బాబు.. ఎన్నికలయ్యాక మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేస్తాడని విమర్శించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం జగన్.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిపై నిప్పులు చెరిగారు. జననేత రాకతో పొన్నూరులో పండుగ వాతావరం నెలకొంది. సీఎం నినాదాలతో ప్రచార సభ మార్మోగిపోయింది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మరో రెండు వారాల్లో కురుక్షేత్ర సంగ్రామం జరగబోతుందన్నారు. ఈ యుద్ధంలో ఓ వైపు కౌరవ సేన, దృష్ట చతుష్టయం ఉందని విమర్శించారు. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు అందరినీ మోసం చేసిన చరిత్ర ఆ కూటమిని దుయ్యబట్టారు. ఆయనకు మద్దతుగా రెండు జాతీయ పార్టీలు, ఉన్నాయని ఒక వదినమ్మ, ఒక దత్తపుత్రుడు, కొన్ని మీడియా సంస్థలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవాడికి మేలు చేసిన చరిత్రలేని వీళ్లంతా కూటమిగా చేరి ఇంటింటికీ మంచి చేసిన ఒకే ఒక్కడైన మీ జగన్‌తో యుద్ధం చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ నమ్ముకున్నది మిమ్మల్ని, పైనున్న ఆ దేవుడినే అని తెలిపారు. జగన్ పొత్తు ప్రజలతోనే ఉంన్నారు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్లకు ప్రజల ఇంటి అభివృద్ధిని నిర్ణయించేవన్నారు. పేదల తలరాతలను నిర్ణయించేవని చెప్పారు. వైఎస్ జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని.. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పతకాలన్నీ ఆగిపోతాయని తెలిపారు. ఈక్రమంలో కూటమి నేతలపై వ్యాఖ్యలను తీవ్రతరం చేశారు. ముఖ్యంగా చంద్రబాబు పై విమర్శలు చేశారు. ఎన్నికల్లో చంద్రబాబు సాధ్యం కాని హామీలతో మరోసారి మోసం చేస్తున్నారని, బాబును నమ్మడమంటే పులినోట్లో తలకాయ పెట్టినట్లేనని ఆరోపించారు. వైసీపీ అమలు చేసిన పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ తిరిగి అధికారంలోకి రావాలని, చంద్రబాబుకు వేస్తే పథకాలు ముగింపు అవుతాయని పేర్కొన్నారు. 14 ఏండ్ల పాటు సీఎంగా పనిచేసినా చంద్రబాబు గుర్తుకు వచ్చే పథకాలు ఏమైనా ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. పేదలకు ఏ ఒక్క మంచి పథకాలు లేవని ఆరోపించారు. జన్మభూమి కమిటీల మీద నమ్మకం ఉంటే అధికారంలో వస్తే తిరిగి ధైర్యంగా పునరుద్దరిస్తావా లేదా అంటూ నిలదీశారు. వాలంటీర్ల వ్యవస్థను తిరిగి తీసుకొస్తానని వెల్లడించారు. 2014లోనూ జనసేన, బీజేపీతో కూటమి కట్టి ఎడాపెడా వాగ్దానాలు చేశారని, అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కి ప్రజల జీవితాలతో చెలగాటమాడారని ఆరోపించారు. రైతుల రుణమాఫీ, పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేయలేదని దుయ్యబట్టారు. ఆడబిడ్డ పుట్టిన వెంటనే రూ. 25 వేలు బ్యాంకులో డిపాజిట్ చేస్తామని అన్నారు. ఇంటికో ఉద్యోగం లేదంటే నెలకు రూ. 200. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు తలరాతలు రాసే ఎన్నికలని, ప్రజలు ఆలోచించి మంచి చేసే పార్టీకి ఓటు వేయాలని కోరారు. సీఎం జగన్ పూర్తి ప్రసంగం విశ్వసనీయత ఉన్న ఈ ప్రభుత్వం మీద విలువలు లేని చంద్రబాబు ఎలా నోరుపారేసుకుంటున్నారో వింటున్నారు కదా అని అన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఏం చేశాడో చెప్పకుండా జగన్‌ను తిడుతున్నాడు. చంద్రబాబు నన్ను ఒక బచ్చా అంటున్నాడు. పోయేకాలం వచ్చినప్పుడు విలన్‌లందరికీ హీరో బచ్చాలనే కనిపిస్తాడు. నువ్వు బచ్చా అంటున్న నేను ఎన్నికల్లో ఒంటరిగా నిలబడి ధైర్యంగా పోరాడుతున్నానని సవాల్ చేశారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తు వచ్చే ఒక్కమంచి పథకం అయినా ఉందా అన్నారు. చంద్రబాబు ప్రజలకు తాను చేసిన మేలు చెప్పి ఓట్లు ఎందుకు అడగలేకపోతున్నాడని ఎద్దేవా చేశారు. అమ్మ ఒడి, చేయూత, ఆసరా, సున్నావడ్డీ, ఈబీసీ నేస్తం, వాహనమిత్ర, పెన్షన్ వంటి పథకాలు నువ్వు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఐదేళ్లలో నేను అమలు చేసిన పథకాలనే అమలు చేస్తానని ఎందుకు చెబుతున్నావని అన్నారు. గత మేనిఫెస్టోలో చెప్పినవి 99 శాతం హామీలు అమలు చేశాం. లంచాలు, వివక్ష లేకుండా రూ. 2 లక్షల 70 వేల కోట్లు అందించాం నాడు-నేడుతో విద్యా, వైద్య రంగంలో మార్పులు తీసుకొచ్చాం. 31 లక్షల ఇళ్ల పట్టాలు,. 22 లక్షల ఇళ్ల నిర్మాణం ఈ 58 నెలల కాలంలోనే జరిగింది. నా కేబినెట్‌లో 68శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నారు. 58 నెలల్లోనే 2 లక్షల 31 వేల ఉద్యోగాలిచ్చాం. 200 స్థానాల్లో 100 టికెట్లు నా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకే ఇచ్చా. పేదల భవిష్యత్తు మరో రెండడుగులు ముందుకు వేసేలా 2024 మేనిఫెస్టో ఉందని జగన్ వివరించారు.

# ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో భూములు హాంఫట్



- మన భూములు లాక్కునే దుష్టపన్నాగం
- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కన్నా ఎపి స్కామ్ పెద్దది
- ఐదేళ్లుగా బటన్ నొక్కే నాటకాలతో ప్రజలకు బురిడీ
- ఐదేళ్ల జగన్ పాలనలో ఎపి సర్వనాశనం
- డోన్ సభలో టిడిపి అధినేత చంద్రబాబు నిప్పులు

**నంద్యాల, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో జగన్ ప్రభుత్వం భూములు దోచుకునేందుకు కుట్ర పన్నిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మన భూములు మనకు దక్కకుండా సీఎం జగన్ చేస్తారని విరుచుకుపడ్డారు. ప్రజల ఆస్తులు దోచుకునేందుకు కుట్ర పన్నారని విమర్శించారు. నంద్యాల జిల్లాలోని డోన్‌లో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. జే బ్రాండ్స్ రద్దు చేసే బాధ్యత తనదని.. మద్యం ధరలను తగ్గిస్తామని మాటిచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కంటే.. ఏపీ లిక్కర్ స్కాం పెద్దదని ఆరోపించారు. డోన్ గంజాయి మయంమైందన్నారు. జగన్ బటన్ నొక్కుతానని ఐదేళ్లు

నాటాకాలాడారని.. ఆయన బటన్ నొక్కితే కంటిపై పడిందని సెటైర్లు గుప్పించారు. లేని గులకరాయి నాటకం రక్తి కట్టిందన్నారు. ఐదేళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏపీ సర్వనాశనమైందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. రైతు కూలీలు దీనావస్థలో ఉన్నారని చెప్పుకొచ్చారు. హార్టికల్చర్‌ను నిర్వీర్యం చేశారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే మసీదులు కూల్చి వేస్తామని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మసీదులు నిర్మించిన పార్టీ టీడీపీ, ముస్లింలకు సంక్షేమ పథకాలు ఇచ్చామని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో ముస్లింలకు ఎపుడూ అన్యాయం జరగదన్నారు.రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. మే 13న వారిని పట్టుకోవడానికి సిద్ధమా అని అడిగారు. పిట్ట కథలు, కట్టుకథల మంత్రికి కాలం చెల్లిందని విమర్శించారు. ఆయనకు రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు. హరికథలు చెప్పే మంత్రి వల్ల ఏమైనా బాగుపడ్డారా అని ప్రశ్నించారు. ఆర్థిక మంత్రి అంటే అప్పుల మంత్రి అని అర్థమని ఎద్దేవా చేశారు. బుగ్గన రాష్ట్రం అప్పు కడతారా అని నిలదీశారు. మే 13 తర్వాత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్‌లో ఉంటాడో పారిపోతాడో తెలియదన్నారు. ఈ ఎన్నికలు విధ్వంసకర పాలనకు అభివృద్ధికి సవాల్ అని చెప్పుకొచ్చారు. ధర్మానికి , ఆ ధర్మానికి మధ్య ఈ ఎన్నికల పోరాటమన్నారు. ఇక్కడ ఆర్థిక మంత్రి బుగ్గనకు అక్కడ జగన్ కు ఒళ్లంతా అహంకారమెక్కిందని ఫైర్ అయ్యారు. వీరికి కొవ్వు తగ్గించాలని మండలించారు. అహంకారంతో జగన్ విధ్వంసం చేసి వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారని మండిపడ్డారు. మీ జీవితాలను చీకటి మయం చేసిన దొంగలను వదిలిపెడతారా అని నిలదీశారు.వైసీపీ శాశ్వతంగా అధికారంలో ఉండిపోతుందని అనుకున్నారని... కానీ ఐదేళ్ల తర్వాత మీ దగ్గరికి రావాలని మరిచి పోయారన్నారు. సైకో ముఖ్యమంత్రి పరదాలు కట్టుకొని తిరుతాడని.. ఎన్నికల ముందు ఇప్పుడు మీ ముందుకు వచ్చాడన్నారు.ప్రజలకు ఏమి చేశాడో మీడియా ముఖ్యంగా సైకో ముఖ్యమంత్రి ఏనాడైనా చెప్పాడా అని ప్రశ్నించారు. డోన్‌లో జన ప్రభంజనాన్ని చూస్తే వైసీపీకి కాలం చెల్లిందని హెచ్చరించారు. పరిపాలన అంటే అప్పులు చేయడం, అరికట్టలు చేయడం కాదని బుగ్గన నేర్చుకోవాలని హితవు పలికారు. ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలని అన్నారు. జగన్ రంగుల పిచ్చోడని.. రూ. 3000 కోట్లు రంగులకు ఖర్చు పెట్టారని విమర్శించారు. బడికి, గుడికి.. చెట్టుకు, పుట్టకు రంగులు వేశారని ధ్వజమెత్తారు. సాక్షి పేపర్‌కు ప్రకటనల కింద రూ. 1000 కోట్లు ఇచ్చారని ధ్వజమెత్తారు. సలహాదారులకు రూ. 700 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. రాయలసీమలో ప్రాజెక్టుల కోసం ఖర్చు పెట్టారా అని నిలదీశారు. మీ భూములను జగన్ రెడ్డి పేరుతో రాసుకుంటున్నారని.. ఇది చాలా ప్రమాదకరమైన విషయమన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుంచి భూముల వివరాలు ఉన్నాయని... రేపు రాబోవు రోజుల్లో మీ పేరు మీద ఏమీ ఉండవని చెప్పారు. జగన్‌ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే మీ జీవితాలు తారుమారవుతాయని హెచ్చరించారు. భూములను కొట్టేయడానికి ఈ సైకో జగన్ ప్రణాళిక తయారు చేసుకున్నారని ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కింద రికార్డులు మార్చి దుర్మార్గులు వారి పేరు మీద మార్చుకుంటారని ధ్వజమెత్తారు. జగన్ 5 ఏళ్లలో వ్యవసాయని అస్తవ్యస్తంగా మార్చారని ఫైర్ అయ్యారు. రైతులను నష్టం చేశారని, రైతు కూలీలు దినావస్థలో ఉన్నారని చెప్పుకొచ్చారు. తన హయాంలో 90? తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చానని.. రాష్ట్రంలో వ్యవసాయం ఎత్తిపోయిందని చెప్పారు.కూటమి అధికారంలోకి వస్తే అన్నదాతలను ఆదుకుంటామని.. ప్రతి రైతుకు 20వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

మాజీ మంత్రి వివేకానందారెడ్డిని చంపిన హంతకులను జగన్ కాపాడుతున్నారని ధ్వజమెత్తారు. బుగ్గనకు

ఏమి తెలీదంట..నంగనాచి ఆంట అని ఎద్దేవా చేశారు.తనకు విశ్వసనీయత లేదని చెబుతున్నారని.. తన విశ్వసనీయత ఏ మారుమూలకు వెళ్లినా తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ప్రజా వేదిక, రాజధాని విధ్వంసం అంటే ఎవరి పెరు చెబుతారని ప్రశ్నించారు. ఏపీకి 10 ఏళ్లయినా రాజధాని లేదని.. రాజధాని లేకుండా సైకో, దుష్టుడు చేశారని దుయ్యబట్టారు. తనది సామాజిక న్యాయం, జగన్‌ది సామాజిక ద్రోహమని అన్నారు. అన్ని కులాలకు న్యాయం చేసే బాధ్యత తనదని మాటిచ్చారు. ధర్మవరం సుబ్బారెడ్డిని ఒప్పించి టికెట్ కోట్లకు ఇచ్చానని చెప్పారు. సుబ్బారెడ్డికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మాదిగలకు, మాలలకు సమ న్యాయం చేస్తామన్నారు. రాయలసీమలో బలిజలకు వైసీపీ ఒక్క సీటు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. బలిజలకు రెండు సీట్లు కూటమి ఇచ్చిందని చంద్రబాబు తెలిపారు.

# జగన్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

- చంద్రబాబు వ్యాఖ్యలపై మండిపడ్డ భారతి

**కడప, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అనుచిత వ్యాఖ్యలు చేశారని సిఎం జగన్ సతీమణి వైఎస్ భారతి ఆక్షేపించారు.. చంద్రబాబు వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. సీఎం జగన్ పాలనపై ప్రజలు సంతోషగా ఉన్నారని భారతి అన్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. పులివెందులలో అభివృద్ధి లేదనే వారికి కళ్లు లేవు అనుకోవాలి. పులివెందులలో ఎంతో అభివృద్ధి జరిగింది. చంద్రబాబు వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ప్రజాజీవితంలో ఉన్నవారు విచక్షణతో మాట్లాడాలి. చంద్రబాబు నాయుడు వయసులో పెద్దవారు. ఆయన అలా మాట్లాడటం తప్పు. ఒక వ్యక్తిని చంపాలనుకోవడం తప్పు ఏమైనా ఉంటే ప్రజల వద్ద తేల్చుకోవాలి. ఇది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం. ప్రజలను మెప్పించుకోవాలి కానీ, అడ్డు తొలగించుకోవాలనుకోవడం దారుణం అని భారతి అన్నారు. ఇదిలా ఉంటే.. వైఎస్ భారతి ప్రచారానికి పులివెందుల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గడపగడపకు వెళ్లి అయిదేళ్ల కాలంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రస్తుత మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు సీఎం వైఎస్ జగన్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు.

# పవన్ కళ్యాణ్ అఫిడవిట్‌లో అబద్దాలు

- పోతిన వెంకట మహేశ్ మరోసారి విమర్శలు

**విజయవాడ, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

పవన్ కల్యాణ్ ఎన్నికల అఫిడవిట్ నిండా పచ్చి అబద్దాలు, మోసాల చిట్టా ఉందని, విజయవాడ పశ్చిమ టికెట్ దక్కకపోవడంతో జనసేన పార్టీకి గుడ్ బై చెప్పి వైసీపీలో చేరిన పోతిన వెంకట మహేశ్ మరోసారి పవన్ కల్యాణ్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 2014లో జనసేన పార్టీ పెట్టిన తర్వాతనే పవన్ కల్యాణ్ ఆస్తులు బాగా కొనుగోలు చేశారని, ఆయనకు సినిమా రంగం కంటే రాజకీయ రంగమే బాగా కలిసొచ్చినట్టుగా అర్థమవుతోందని చెప్పారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆయనకు బాగా లాభాలు వచ్చాయని, చంద్రబాబు ఇచ్చిన ప్యాకేజితో ఆస్తులు కొనుగోలు చేసినట్టు స్పష్టమవుతోందని పోతిన మహేశ్ ఆరోపించారు. పవన్ కల్యాణ్ నటించిన గత 4 చిత్రాల్లో రెండు ఫెయిల్ అయ్యాయని, రెండు యావరేజ్‌గా ఆడాయని అన్నారు. పవన్ అఫిడవిట్‌లో తన ఆస్తుల విలువ రూ.90 కోట్లుగా చూపించారని, కానీ మార్కెట్ రేటును ఎక్కడా చూపించలేదని విమర్శించారు. మార్కెట్ రేటు ప్రకారం ఆయన ఆస్తుల విలువ రూ.400 నుంచి రూ.450 కోట్లు ఉంటుందని అన్నారు. పవన్ కళ్యాణ్ విద్యార్హత టెన్త్ క్లాస్ అనేది కూడా వివాదాస్పదమేనని పోతిన మహేశ్ అన్నారు. ఓ ఆస్తి విషయంలో ఆయన గిఫ్ట్ ఫ్రమ్ మదర్ అని రాశారని, మరి వారి తల్లిగారు ఇచ్చారా, దత్తత తల్లి ఇచ్చారా..? అనేది స్పష్టత లేదని ఎద్దేవా చేశారు. పవన్ ఆదాయం రూ.114 కోట్లు, కట్టిన పన్ను రూ.67 కోట్లు కాగా.. ఇచ్చిన విరాళాలు రూ.20 కోట్లు పోతే మిగిలిన రూ.20 కోట్లతో రూ.90 కోట్ల విలువైన ఆస్తులు ఎలా కొన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. సినిమాలకు తీసుకున్న అడ్వాన్సులను కూడా అప్పులుగా చూపించిన అపర మేధావి పవన్ కళ్యాణ్ అని పోతిన మహేశ్ అన్నారు. ఆయన ఆర్థిక మోసాలకు పాల్పడినట్టు చాలా స్పష్టంగా అర్థమవుతోందని చెప్పారు. అందుకే ఆయన అఫిడవిట్ మొత్తాన్ని ఒకసారి ఆదాయ పన్ను అధికారులు తనిఖీ చేయాలన్నారు. తేడా వస్తే శిక్ష కూడా వేయాలని డిమాండ్ చేశారు.

# కెటిఆర్ ఓ డ్రామా ఆర్టిస్ట్

- బండి సంజయ్ విమర్శలు

**కరీంనగర్, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ రాజుకుంటోంది. ఇరు పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్ అని.. ఆయనకు ఒకప్పుడు వేసుకునేందుకు బట్టలు కూడా ఉండేవి కావని ఎద్దేవా చేశారు. తనను గాలి తిరుగుడు అనడంపై బండి సంజయ్ మండిపడ్డారు. 'నీ అయ్య లేకపోతే నీ బతుకు ఏంది?' అని కేటీఆర్‌ను నిలదీశారు. తాను జనం కోసం పోరాడానని.. కేటీఆర్ అమెరికాలో చిప్పలు కడిగాడని విమర్శించారు. ఎన్నికలు వస్తేనే కేంద్ర పాలిత ప్రాంతం గుర్తుకు వస్తుందన్నారు. 'నీ అవినీతిని బయట పెడుతానన్నారు. ఇప్పటికే నీ చెల్లె జైలుకు పోయింది. మేం రాముడి వారసులం. మీరు బాబర్ వారసులు' అంటూ కేటీఆర్‌పై బండి సంజయ్ విరుచుకుపడ్డారు.

# రాజ్‌నాథ్ సింగ్ నామినేషన్ దాఖలు

**లక్నో, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

బిజెపి సీనియర్ నేత రాజ్‌నాథ్ సింగ్ సోమవారం లక్నో లోక్‌సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కేంద్ర రక్షణ మంత్రితో కలిసి నామినేషన్ దాఖలు చేసేందుకు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. లక్నో నుంచి మూడోసారి ఎన్నిక కావాలనుకుంటున్న సింగ్, ఇతర పార్టీల సీనియర్ నేతలు బిజెపి ప్రధాన కార్యాలయం నుంచి ఊరేగింపుగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి గతంలో ప్రతిష్టాత్మకమైన లక్నో నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. లక్నోలో ఐదో దశలో మే 20న పోలింగ్ జరగనుంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# సిఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసులు సమన్లు

- మే1 విచారణకు రావాలని ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు పంపారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకు సంబంధించిన ఫేక్ వీడియోల కేసులో రేవంత్‌కు సమన్లు పంపిన పోలీసులు, మే 1న విచారణకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను సైతం విచారణకు తీసుకురావాలని సమన్లలో పేర్కొన్నారు. హోంమంత్రిత్వ శాఖ, బీజేపీ పార్టీ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేవంత్‌కు పోలీసులు సమన్లు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. అమిత్ షా ఇటీవల తెలంగాణ పర్యటించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, షా ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు ఫేక్ వీడియోపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. ఈ మేరకు నకిలీ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోంశాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపింది.

## బిబి పాటిల్ కాన్వాయ్‌లో డబుబ్లు పట్టివేత

**మెదక్, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కాన్వాయ్‌లో డబ్బులు దొరకడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. ఎన్నికల కోడ్ నిబంధనలకు అనుగుణంగా పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మెదక్ జిల్లా టెక్మాల్ మండలం బొడ్మాట్ పల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేయగా బీబీ పాటిల్ కాన్వాయ్‌లో 1.60 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు చూపించకపోవడంతో నగదు సీజ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పెన్షన్ల పంపిణీలో రాజకీయం

- ప్రభుత్వ యంత్రాంగం ఉన్నా చోద్యం
- కావాలనే జగన్ నాటకాలు: చంద్రబాబు

**కర్నూలు, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

పెన్షన్ పంపిణీలో ఏపీ ప్రభుత్వం నిర్ణయంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ వ్యాప్తంగా 1.26 లక్షల సచివాలయం సిబ్బంది, 15 వేల మంది పంచాయతీ కార్యదర్శులు, 5 వేల మంది వెలుగు సిబ్బంది, 5 వేల మంది వ్యవసాయ సిబ్బంది, 3 వేల మంది హార్టికల్చర్ సిబ్బంది గ్రామ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. వీరితో పెన్షన్ పంపిణీ చేయిస్తే ఒక్కొక్కరు 45 మందికి మాత్రమే పెన్షన్ ఒక్కరోజులో ఇవ్వొచ్చని చంద్రబాబు స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా గూడూరులో చంద్రబాబు క్యాంప్ సైట్ లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఏపీ సీఎం వైఎస్ జగన్ తన బాధ్యతలను విస్మరించారు. జవాబుదారీ తనానికి బదులుగా ఎం శవరాజకీయాలు చేస్తున్నాడు. ఇంటి వద్దే పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉన్నా, స్వార్థ ప్రయోజనాల కోసం అలా కుదరదని చెప్తున్నారు. వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం చెప్పింది. పెన్షన్ల పంపిణీని ఏపీ ప్రభుత్వం రాజకీయం చేస్తోంది. ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్లు ఇవ్వాల్సి ఉన్నా, డబ్బుల్లేక 3వ తేదీన పెన్షన్ ఇవ్వాలని మార్చి 28న సర్క్యులేషన్ విడుదల చేశారు. వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయొద్దని మార్చి 29న ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది. డబ్బులు లేక పెన్షన్లు వాలంటీర్లతో పంపిణీ చేయలేదు, అదే సమయంలో వైసీపీ నేతలు వృద్ధులను ఎండలో పదేపదే సచివాలయాల చుట్టూ తిప్పించారు. ఈ కుట్రల కారణంగా 33 మందిని చనిపోయారు. ఆ మరణాలు ప్రభుత్వ హత్యలే. వారు ఆత్మహత్య చేసుకోలేదు' అని వివరించారు. ఏప్రిల్ నెలకు సంబంధించి వైసీపీ చేసిన కుట్ర, కుతంత్రం వల్ల 33 మంది ప్రాణాలు కోల్పోయారు. నెల రోజుల కిందటి కుట్రలను జగన్ మోచేతి నీళ్లు తాగే అధికారులు అమలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉంటే ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కమిషన్ (ఇఅ) కింద పని చేయాలి. సీఎస్, గవర్నర్, ఎన్నికల కమిషన్ ను కలిసి పెన్షన్లు ఇంటి వద్దే పంపిణీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. సచివాలయాల్లో ఇవ్వకుండా నేరుగా ఇంటి వద్దే ఇవ్వొచ్చు. ఈసీ మాట పెడచెవిన పెట్టి.. పెన్షనర్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెబుతున్నారు. బ్యాంక్ అకౌంట్ లేని వాళ్లకు మాత్రమే ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. 65,49,000 మంది లబ్దిదారుల్లో 45.92 లక్షల మంది అకౌంట్లు దొరికాయని చెబుతున్నారు. ఏప్రిల్ నెల సమయంలో లేని బ్యాంక్ అకౌంట్లు...ఇప్పుడు ఎలా వచ్చాయని చంద్రబాబు ప్రశ్నించారు. 25 శాతం మందికి అకౌంట్లు లేవని ప్రభుత్వానికి ఇప్పుడెలా తెలిసిందని,భోగస్ రిపోర్టులతో కాలయాపన కాకుండా ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని చంద్రబాబు సూచించారు. బ్యాంకు అకౌంట్లో పింఛన్ డబ్బులు వేస్తే.. వాళ్లు ఎండలో బ్యాంకులు, ఏటీఎంలకు క్యూ కట్టి ప్రాణాలు పోతే ఏపీ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని చంద్రబాబు హెచ్చరించారు. ఓటర్ స్లిప్పులు ఇచ్చేందుకు 41,230 మంది బీఎల్వోలుగా పని చేస్తున్నారని.. వీరితో పెన్షన్లు పంపిణీ చేస్తే ప్రక్రియ ఈజీగా పూర్తవుతుందన్నారు. ఎన్నికల నాటికి స్లిప్పులు కూడా ఇవ్వవచ్చని సూచించారు.

## బీఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు

- కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి


**సిద్ధిపేట, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేర్యాల పట్టణంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మద్దతుగా కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ మసమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు ఎక్కువని విమర్శించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామలో దొంగ ఓట్లతో గెలిచాడని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌తో, గతంలో బీఆర్ఎస్ గెలవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కొనసాగుతోందన్నారు. చేర్యాల ప్రజలు డివిజన్ స్థాయి పనులకు పలు దిక్కులకు వెళ్లడం వల్ల ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియాగాంధీని ఒప్పించి తెచ్చిన దానిలో తన పాత్ర ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని 100? అమలు చేయడం కోసం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కృషి చేస్తున్నారన్నారు. రేషన్ కార్డులు,పెన్షన్లు ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. గతంలో ఎంపీగా ఉన్న రోజుల్లో ప్రతి గ్రామానికి మంచినీళ్లు కోసం బోరులు వేయడం జరిగిందని.. అలాగే వృద్ధులకు ఉచిత అనాథ ఆశ్రమం నిర్మించానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

## "వికలాంగుల హక్కులను హరించిన వైసిపిని గద్దె దించుదాం

- మన సంక్షేమాభివృద్ధిని గావించే టిడిపికి ఓటు వేద్దాం
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగౌని రాఘవేంద్ర రెడ్డి
- జిల్లా వికలాంగుల జేఏసీ అధ్యక్షులు బి సి నాగరాజు





**మంత్రాలయం, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం మాధవరం గ్రామంలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగౌని రాఘవేంద్ర రెడ్డి నివాసంలో మంత్రాలయం తాలుకా వికలాంగుల జేఏసీ కన్వీనర్ ఏ ఆర్ సుధాకర్ అధ్యక్షతన మరియు జిల్లా "వికలాంగుల సంక్షేమ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ" (జేఏసీ) అధ్యక్షులు మరియు తాలుకా జనసేన పార్టీ నాయకులు బి సి నాగరాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నియోజకవర్గంలోని వికలాంగులు పాల్గొని టిడిపి పార్టీ కి మద్దతు తెలిపారు, ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు బి సి నాగరాజు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కేవలం వికలాంగులకు మూడు వేల పెన్షన్ ఇస్తు, వికలాంగులకు సంబంధించిన ఎన్నో సామాజిక సంక్షేమ ఫలాలను దూరం చేసిందని, తగిన నిధులు కేటాయించకుండా వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. కానీ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రాగానే ఆరు వేల పెన్షన్ పెంచుతామని, అలాగే వికలాంగులకు సంబంధించిన ఎన్నో సామాజిక సంక్షేమ ఫలాలను అందిస్తామని, వికలాంగుల సంక్షేమ శాఖ, కార్పొరేషన్కు తగిన నిధులు కేటాయిస్తామని తెలిపారని అందుకే ఆయన కు యావత్ వికలాంగుల సమాజం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని పేర్కొన్నారు, అందుకే యావత్ రాష్ట్ర వ్యాప్తంగా, అలాగే మంత్రాలయం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి లోని భాగస్వాములైన టిడిపి, జనసేన, బిజెపి పార్టీల అభ్యర్థులకు ఏ ఒక్క వికలాంగుడి ఓటు చీలకుండా వికలాంగుల ఓటు బ్యాంకు తో గద్దెనెక్కిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లగౌని రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తానని, సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపిన వికలాంగుల సమాజానికి నా భరోసా ఉంటుందని హామీ ఇస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు విశ్వనాథ్, వెంకటేశ్వర్లు, నర్సింహులు, మంత్రాలయం తాలుకా వికలాంగుల సీనియర్ నాయకులు బి. భీమేష్, మహిళా నాయకురాలు రాములక్క, కోసిగి గడ్డం అనుమేష్, పెద్దకడుబూరు వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు పి ఎర్రిస్వామి, కౌతాళం నాయకులు బసవరాజు, నాగమద్దమ్మ, లక్ష్మి, పార్వతి ఎస్ నారాయణ, అటో భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత అధికంగా ఉంది ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

ఉదయం 9 గంటల నుంచే భానుడు తనఉగ్ర రూపాన్ని చూపుతున్నాడు అని కూలీ పనులకు వెళ్ళే వారు త్వరగా పని ముగించుకుని ఇంటికి చేరుకోవాలని కోరారు ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ప్రజలంతా మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పెరగుతున్న ఉష్ణోగ్రతలు వృద్ధులు, చిన్న పిల్లలపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. తగిన జాగ్రత్తలు పాటించాలని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆవసరమైతేనే ఇండ్ల నుంచి బయటకు రావాలని లేక పోతే రావద్దని మంత్రి సూచించారు.


## బాబుని మళ్లీ రప్పిద్దాం




**దేవనకొండ, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు గిరిమల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అలారుదిన్నె. వరి ముక్కల. వెళ్లమకూరు. కూకటి కొండ సింగాపురం. గ్రామాలలో ప్రతి ఇంటికి తిరుగుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ తనయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి కూటమి గెలవాలి ప్రజల తలరాతలు మారాలి అంటూ టిడిపి కూటమిచ్చినటువంటి టాప్ 25 హామీలు హామీల గురించి ఇంటింటా ప్రచారం చేస్తూ ఈ 25 హామీల గురించి వివరించడం జరిగింది ఈ 25 హామీలు ప్రజల బ్రతుకులను మార్చేస్తాయని తెలియజేశారు ఈ 25 హామీల్లో నిరుద్యోగులకు మొదటి సంతకం మెగా డీఎస్సీ వృద్ధులకు నాలుగు వేలపింఛను మరియు వికలాంగులకు 6000 పింఛను, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు 1500, ఉచిత బస్సుప్రయాణం, యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు, తల్లి వందనం కింద 15000 రూపాయలు, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు మరియు ఉచిత ఇసుక పంపిణీ మరియు వాలంటరీల గౌరవేతనం 10000, అన్న క్యాంటీన్ ను తొలగించినా వాటిని మళ్ళీ పునర్ ధరించి అన్న క్యాంటీన్లు భూ హక్కు చట్టం రద్దుచేసి చేయడం, ప్రతి ఇంటికి కుళాయి నీరు సిసి రోడ్లు, బీసీ రక్షణ చట్టం, ఈ విధంగా ప్రతి ఒక్క హామీని ప్రజలకు వివరించడం జరిగింది తమ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, దేవనకొండ మండల వివిధ గ్రామాల ప్రజలు ఆయా గ్రామాల టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ప్రస్తుతం వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు అలాగే నందమూరి, నారా అభిమానులు, బివిజి అభిమానులు అలాగే ఐటీడీపీ, టిఎన్టియుసి, టిఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత టీమ్ మెంబర్స్ అందరూ పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఊపందుకున్న వైఎస్ఆర్సీపీ ప్రచారం





**దేవనకొండ, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలంలోని ఈదులదేవర బండ, నెల్లిబండ, బండగట్టు గ్రామంలో ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేల అభ్యర్థి బుసినే విరూపాక్షి సోదరుడు బుసినే వెంకటేష్ ఆధ్వర్యంలో గెలుపే లక్ష్యంగా గ్రామంలోని ప్రతి గడపకు జగనన్న చేసిన మేలుని వివరిస్తూ మే 13న ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మన అభ్యర్థి విరుపాక్షి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట్ల హరి చక్రపాణి రెడ్డి తనయుడు తరుణ్ రెడ్డి మరియు మాచాపురం నిజాల్ రెడ్డి, కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు, అలర్దిన్నె ప్రభాకర్ రెడ్డి,ప్రేమ్నాథ్ రెడ్డి,మోహన్ రెడ్డి మదన్ మోహన్ రెడ్డి, పాలకుర్తి హర్ష వర్ధన్ రెడ్డి తపాల శ్రీనివాస నాయుడు, లుబుంబ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

మంగళవారం । ఏప్రిల్ । 30 । 2024

జనరల్ న్యూస్ 07

# జగన్ అధికారంలోకి వస్తే మీ ఆస్తులను దోసేస్తాడు





- ద్రామా కంపెనీ వైసీపీని మూసివేసి జగన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయం
- మన సభలు గలగల.... జగన్ సభలు వెలవెల పోతున్నాయి
- వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి గులకరాయి గాయానికి మీరే చికిత్స చేయాలి
- ఐదేళ్లలో ప్రజల జీవితాల్లో కొంతయినా మార్పు రాలేదు
- సైకో జగన్ రాయలసీమకు ఒక్క పనైనా చేశారా
- అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై తొలి సంతకం
- ప్రజలందరూ బాగుంటే నేను ఓటు అడగను.

**డోన్, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణంలో సోమవారం రోజు డోన్ ప్రజా గళం సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో ప్రజల ఉత్సాహం చూస్తూ ఉంటే పోలింగ్ స్టేషన్ల దద్దరిల్లిపోయేలా ఉన్నాయి అన్నారు. రాష్ట్రంలో తిరుగుబాటు మొదలైంది ఈ తిరుగుబాటులో జగన్ కొట్టుకుపోవడం ఖాయం అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై తొలి సంతకం పెడతానని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. డోన్ లో మార్పు వస్తోందని చెప్పారు. శ్రీ లక్ష్మీనరసింహ మద్దిలేటి స్వామి ఆశీస్సులు మనకే ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో డోన్ కి అన్ని మంచి రోజులే వస్తాయని చెప్పారు. జగన్ నవరత్నాలు నవ మోసాలని విమర్శించారు. జగన్ మేనిఫెస్టోకు జనం జీరో మార్కులు ఇస్తున్నారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. టీడీపీసూపర్ సిక్స్.. సూపర్ హిట్ అని తెలిపారు. డోన్ నియోజకవర్గం లోని గ్రామాలలో తాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. మన సభలు గలగల.... జగన్ సభలు వెలవెల పోతున్నాయని సెటైర్లు గుప్పించారు. సోమవారం నాడు జిల్లాలోని డోన్ లో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించేందుకు డోన్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. టికెట్ల విషయంలో సామాజిక న్యాయం పాటించానని చెప్పుకొచ్చారు. వైసీపీలో ఉన్న రెడ్లు వైసీపీ అభ్యర్థులు ప్రజలను దోచుకుంటున్నారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో గద్దె దింపాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 7 అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో టీడీపీ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. తుంగభద్ర నది ప్రవహిస్తోంది. కానీ తాగు, సాగునీటి సమస్య జఠిలంగా ఉంది. కూటమి వల్లనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఐదేళ్లలో ప్రజల జీవితాల్లో కొంతయినా మార్పు రాలేదన్నారు. సైకో జగన్ రాయలసీమకు ఒక్క పనైనా చేశారా అని ప్రశ్నించారు. జగన్కు నీటి విలువ తెలియదని... నీరు లేక 80వేల మంది వలసలు వెళు_న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమలో జగన్ 102 ఇరిగేషన్ ప్రాజెక్టులను రద్దు చేసిన దుర్మార్గుడన్నారు, కర్నూలు జిల్లాలో సాగు, తాగు నీటికి శాశ్వత పరిష్కారం కోసం ఆర్డీఎస్కు రూ.1,955 కోట్లు.. వేదవతికి రూ.1,942 కోట్లు కేటాయిస్తే.. జగన్ ఎందుకు ఈ ప్రాజెక్టులను పూర్తి చేయలేదని చంద్రబాబు ప్రశ్నించారు. 2015లో గుండ్రేవుల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని చెప్పారు. గురు రాఘవేంద్ర ప్రాజెక్టులను జగన్ గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. జగన్ 7 సార్లు కరెంటు బిల్లులు పెంచారని.. తాను అధికారంలోకి వస్తే కరెంటు బిల్లులు పెంచనని.. నాణ్యమైన కరెంటు ఇస్తానని హామీ ఇచ్చారు. నాసిరకం మద్యం అమ్ముతూ... అడబిడ్డల తాళి బొట్లను జగన్ తెంపుతున్నారని ఫైర్ అయ్యారు. డోన్ నియోజకవర్గ ప్రజలు జగన్ ఇచ్చే నాసిరకం మద్యం తాగలేక పక్కన ఉన్న కర్నాటకకు, తెలంగాణ కు వెళ్లి మద్యం తాగివస్తున్నారని చెప్పారు. నిరుద్యోగులకు జగన్ ఉద్యోగాలు ఇవ్వలేదని.. జే బ్రాండ్.. గంజాయి ఇచ్చారని ఆక్షేపించారు. జగన్ మేనిఫెస్టోలోనిరుద్యోగులకు ఏమైనా హామీ ఇచ్చారా అని ప్రశ్నించారు. తాను ముఖ్యమంత్రి అవగానే నిరుద్యోగ భృతి ఇస్తా. పోలీసులకు ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ బాగుంటే నేను ఓటు అడగను. టికెట్ల కేటాయింపులో తాము సామాజిక న్యాయం పాటించామని వెల్లడించారు. ఆస్తిపాస్తులు లేకపోయినప్పటికీ కురుబ సామాజిక వర్గానికి చెందిన సాధారణ ఎంపీటీసీ నాగరాజుకు కర్నూలు ఎంపీ టికెట్ ఇచ్చామని వెల్లడించారు. మరోవైపు, కొన్ని కారణాల వలన సూర్య ప్రకాశ్ రెడ్డి కి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశామని వెల్లడించారు. ధర్మారం సుబ్బారెడ్డికి కచ్చితంగా న్యాయం చేస్తానని అన్నారు కర్నూలు పార్లమెంటు స్థానంతో పాటు, పార్లమెంటు స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను తామే గెలుస్తున్నామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "పక్కనే తుంగభద్ర ఉన్నా తాగడానికి నీళ్లున్నాయా మీకు? సాగునీరు వచ్చిందా? ఇసుక మాఫియా ఉండా, లేదా? ఇసుక దొంగిలించే నాయకులు ఒక్క పని చేశాడా? ఒక ఊరికైనా మంచి నీరు ఇచ్చాడా? ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చాడా?ఈసారి ఎన్నికల్లో గెలిచేది కూటమి అభ్యర్థులే. కూటమి వస్తేనే మళ్లీ అభివృద్ధి చెందుతుంది. ఈ ముఖ్యమంత్రి ఒక సైకో. ఈ. సైకోను నమ్ముకుని అందరూ మునిగిపోయారు. ప్రజలందరూ బాగుంటే నేను ఓటు అడగను... మీరందరూ బాగున్నారా? ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజల జీవితాల్లో ఎంతో కొంత మార్పు రావాలి కదా. వచ్చిందా మార్పు? రాయలసీమలో 52 సీట్లలో గెలిపించారు. పాదయాత్రలో మోసాలు చేశాడు, అబద్ధాలు చెప్పాడు... నెత్తిన చెయ్యి పెట్టాడు. బుగ్గలు నిమిరాడు, ముద్దులు పెట్టాడు... మీరందరూ ఐస్ అయిపోయారు. ప్రజలది వెన్నలాంటి మనసు... అతడ కరడుగట్టిన ఉగ్రవాది. ఆ ఉగ్రవాది నాటకానికి నా ప్రజానీకం బలైపోయారు... అదే నా బాధ! ఇతడికి నీటి విలువ తెలుసా? రైతులకు నీటి విలువ తెలుసు, నాకు నీటి విలువ తెలుసు... నీరు జీవితాలను మార్చుతుంది. సాగునీరు, తాగునీరు ఎక్కడుంటే అక్కడ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారు. టెక్నాలజీ యుగంలో కూడా ఇక్కడ నీళ్లు లేవంటే గుండె తరుక్కుపోతోంది. 40 ఏళ్లు మీరు నన్ను ఆదరించారు. నా జీవితాశయం ఒకటే, ఆంధ్రప్రదేశ్ లో పేదరికం లేని సమాజాన్ని చూడాలి... అందుకోసం నేను కృషి చేస్తాను. సంపద సృష్టిస్తా... ఆదాయం పెంచుతా... ఆ ఆదాయాన్ని మీకు పంచుతా... చేపలు ఇవ్వడమే కాదు, చేపలు పట్టే విధానం కూడా నేర్పించి ఆ అడబిడ్డలను లక్షాధికారులను చేస్తా. ఈ సందర్భంగా హామీ ఇస్తున్నా... మహాశక్తి పథకంలో భాగంగా అడబిడ్డలకు నాలుగు కార్యక్రమాలు ఇస్తున్నా, ప్రతి అడబిడ్డకు నెలకు. రూ.1500... ఏడాదికి రూ.18 వేలు, ఐదేళ్లలో రూ.90 వేలు. ఇస్తాం. తల్లికి వందనం కింద చదువుకునే పిల్లల కోసం ఎంతమంది ఉంటే అంతమందికి రూ.15 వేలు చొప్పన అకౌంట్లలో వేస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. ఈ నాలుగే కాదు... ద్వాక్రా సంఘాల వారికి కూడా హామీ ఇస్తున్నా... రూ.10 లక్షలు వడ్డీలేని రుణాలు ఇస్తా" అని చంద్రబాబు వివరించారు.

# రుణమాఫీపై మారమార్చాడని గ్యారెంటీ ఏంటి?

- ఆగస్టు 15న రుణమాఫీ అన్నారు
- డేట్ మార్చి జనవరి 26న రుణమాఫీ అంటారు!
- కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానన్న రేవంత్ రెడ్డి మళ్ళీ మాట మార్చి జనవరి 26న రుణమాఫీ చేస్తానని అంటాడని కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో కార్నర్ మీటింగ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు చాలా ప్రాముఖ్యత కూడుకున్నది ఆశమాశి ఎన్నికలు కాదన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి పార్లమెంటులో 17 సీట్లతో తెలంగాణ బిల్లు ఎలా పెడతారని ఎద్దేవా చేశారన్నారు.దేశంలోని ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసి తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ నాయకత్వం సాధించామన్నారు. హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా తెలంగాణ ఆంధ్ర ఉమ్మడి రాజధానిగా ఏర్పాటు చేసే ప్రమాదముందన్నారు. గోదావరి జలాలను తెలంగాణ వాటా కోసం ఆనాడు కేంద్రమంత్రితో పోరాటం చేసి సాధించుకుందామని తెలిపారు. నది జలాల వాటాల కోసం కేంద్రంలో కొట్లాడేది టిఆర్ఎస్ పార్టీ ఎంపీలే తప్ప బిజెపి కాంగ్రెస్ పార్టీలు పోరాటం చేయరన్నారు. కరీంనగర్ జిల్లాకు 1000 కోట్లతో స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దామన్నారు. కరీంనగర్ నుండి సిద్దిపేట సిరిసిల్ల వేములవాడ హైదరాబాద్ గజ్వేల్ వరంగల్ లాంటి ప్రాంతాలకు ఫోర్ వే లైన్లను తీసుకువచ్చింది టిఆర్ఎస్ పార్టీ కాదా? అని ప్రశ్నించారు.ఉప్పల్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిచేసిన రైల్వే శాఖ ఆధ్వర్యంలో చేసే పనిని బిజెపి పార్టీ ఎందుకు చేయలేకపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ అందించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ కూడా సాంక్షన్ చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆరవాయితీగా రెండేళ్లకు ఒకసారి ముఖ్యమంత్రి మారుతారు అది తప్పకుండా జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి మారిన మరుక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందన్నారు. ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానన్న రేవంత్ రెడ్డి మళ్ళీ మాట మార్చి జనవరి 26న రుణమాఫీ చేస్తానని అంటాడని కీలక వ్యాఖ్యలు చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను పార్లమెంటుకు పంపండి రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజల కోసం పోరాటం చేస్తానని తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్ ఘోర రోడ్డుప్రమాదం..

- ఆగిఉన్న కారును ఢీ కొట్టిన్న ట్రక్కు
- 10 మంది మృతి, 23 మందికి గాయాలు

**బెమెతర, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

ఛత్తీస్ గఢ్ లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బెమెతర హైవేపై ఆగిఉన్న కారును ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు సహా.. 10 మంది మరణించారు. మరో 23 మందికి గాయాలయ్యాయి. వీరిలో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు.. క్షతగాత్రులను రాయ్ పూర్ ఎయిమ్స్ కు తరలించి చికిత్స చేస్తున్నారు. మృతులు, క్షతగాత్రులంతా తిరయ్య గ్రామంలో జరిగిన ఒక ఫ్యామిలీ ఫంక్షన్ కు వెళ్లొస్తున్న క్రమంలో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రయాణికులతో వెళ్తున్న ట్రక్కు.. హైవేపై ఆగి ఉన్న కారును ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది. కాగా.. కర్ణాటకలో జరిగిన రథం ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. విజయపుర జిల్లాలో లచ్యన గ్రామంలో ఆదివారం ఓ ఆలయం వద్ద రథోత్సవ కార్యక్రమం జరిగింది. ఉత్సవంలో ఇద్దరు వ్యక్తులు రథ చక్రాల కిందపడి మరణించారు. మృతులు బందు కటకదొండ (35), సోబు షిండే (55)గా గుర్తించారు. గ్రామంలోని ఆరాధ్యదైవం శ్రీ సిద్దలింగ మహారాజుకు చెందిన రథాన్ని తిలకించేందుకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. తొక్కిసలాట జరగడంతో కొందరు రథచక్రాల కింద నలిగిపోయారు. ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలవ్వగా.. ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు.

# కాంగ్రెస్ వస్తే బీసీగణన పథకాలు

- కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

మొయినాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి జి. రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీని గెలిపిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రిజర్వేషన్లు పోతాయి.. కాంగ్రెస్ వస్తే బీసీగణన పథకాలు వస్తాయని తెలిపారు. ఇదే విషయాన్ని మొన్నటి సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడగానే.. బీజేపీ నేతలకు గుబులు పట్టుకుందని అన్నారు. అందుకే ఇప్పుడు మాట మార్చి ఏదేదో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.గత ఐదేళ్ళలో తన ఇంటికి వచ్చిన ప్రతీ ఒక్కరినీ ఆదరించానన్నారు. ప్రతీ ఒక్కరి కష్టం తెలుసుకుని, తీర్చటానికి ప్రయత్నించానని తెలిపారు. ఐదేళ్ల నుంచి జనాన్ని పట్టించుకోని బీజేపీ అభ్యర్థి.. ఇప్పుడొచ్చి అందరికీ అపాయింట్మెంట్ ఇస్తా, అందరినీ కలుస్తా అంటే ఎవరు నమ్ముతారని ఆరోపించారు. చేవెళ్ల లోక్?సభ పరిధిలో అందరికీ ఆరు గ్యారెంటీలను అమలు చేయించే బాధ్యత తనదని రంజిత్ రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రూ.500కే గ్యాస్ సిలిండరు వస్తుంది.. అర్హులైన వారందరకీ 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు స్కీమ్ వర్తిస్తుందని చెప్పారు.లోక్?సభ ఎన్నికలు అయిపోయాక తాము ఎక్కడికీ పోమని.. ఈ గడ్డ మీదనే ఉంటామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం మళ్లీ మీ దగ్గరకే వస్తామని రంజిత్ రెడ్డి తెలిపారు. మీలో ఎవరికైనా ఆరు గ్యారంటీలు అమలుకాకపోతే అప్పుడు అడగండి అని అన్నారు. ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేసి తీరతామని రంజిత్ రెడ్డి పేర్కొన్నారు.

# కూటమి నేతలకు ఇసి షాక్

- స్వతంత్రులకు పలుచోట్ల గ్లాస్ గుర్తు
- జనసేన గుర్తును కేటాయించడంపై కొత్త తలనొప్పి

**అమరావతి, ఏప్రిల్ 29 (పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా పోటీచేస్తున్న క్రమంలో వీరికి షిక్ తగిలింది. మేనిఫెస్టోపై కసరత్తు పూర్తి కావడంతో మంగళవారం రిలీజ్ చేయడానికి రంగం సిద్ధమైంది. అభ్యర్థుల ప్రకటన, నామినేషన్లు, ఉపసంహరణ.. ఎన్నికల ప్రచార జోరు అన్నీ సవ్యంగా సాగుతున్న సమయంలో కూటమికి కొత్త తలనొప్పి వచ్చిపడింది.ఈ ఎన్నికల్లో పలు చోట్ల రెబల్స్, ఇండిపెండెంట్లుగా పోటీచేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు గాజు గ్లాస్ గుర్తును కేటాయించడంతో కూటమిలో గందరగోళం నెలకొన్నట్లయ్యింది. కూటమి సీట్ల పంపకంలో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, 02 పార్లమెంట్ స్థానాలను కేటాయించడం జరిగింది. అయితే.. ఈ పార్టీ గుర్తుగా ఉన్న గాజు గ్లాస్‌పై మొదట్నుంచీ వివాదమే నడుస్తుండగా.. న్యాయస్థానాల తీర్పులతో రిలీఫ్ అయినప్పటికీ ఇప్పుడు రెబల్స్, ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఇదే గుర్తును కేటాయించడం గమనార్హం. జనసేనకు మాత్రమే గాజు గ్లాసు కేటాయించగా.. ఫ్రీ సింబల్ జాబితాలో ఎన్నికల కమిషన్ పెట్టడం గమనార్హం. పైగా.. జనసేన పోటీలో లేని చోట ఫ్రీ సింబల్ జాబితాలో గాజు గ్లాస్ గుర్తు ఉండటంతో కూటమి నేతలు తలలుపట్టుకున్నారు. ఈదెబ్బతో టీడీపీ నేతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటి వరకూ కొందరికి ఈ గుర్తులను ఈసీ కేటాయించగా.. మరికొందరికి కేటాయించే అవకాశాలు మెండుగానే కనిపిస్తున్నాయి. అదీ టీడీపీ, బీజేపీ అభ్యర్థులున్న చోట అయితే పెద్ద తలనొప్పే.! జనసేనకు గుర్తింపు లేకపోవడంతోనే ఈ సమస్య ఏర్పడిందనే వాదనలు గట్టిగానే వినిపిస్తున్నాయి. అయితే.. టీడీపీ, బీజేపీ, జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట ఓటర్లు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందన్నది ఆ పార్టీ నేతలు చెబుతున్న మాట. ఎందుకంటే.. స్వతంత్ర అభ్యర్థికి కూడా గ్లాసు గుర్తు కేటాయిస్తే.. జనసేన అభ్యర్థి అనుకొని ఓట్లు వేసే అవకాశాలు కచ్చితంగా ఉంటాయి. దీంతో న్యాయస్థానానికి వెళ్లడానికి కూటమి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. చివరి నిమిషంలో ఏదైనా మార్పులు, చేర్పులు చేసే అవకాశం వస్తే బాగుటుందని కూటమి ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# ముద్దు సీన్స్‌కు నేను దూరం : మృణాళ్ ఠాకూర్

తన నటనతో అభిమానుల్ని సొంతం చేసుకుని వరుస అవకాశాలు అందుకుంటున్నారు నటి మృణాల్ ఠాకూర్. 'సీతారామం'తో దక్షిణాదిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె ముద్దు సన్నివేశాల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'రొమాంటిక్ సీన్స్‌లో నటించడం నాకు సౌకర్యవంతంగా ఉండదు. ముద్దు సన్నివేశాలు ఉన్న కారణంగా కొన్ని సినిమాలు వదులుకున్న సందర్భాలూ ఉన్నాయి. అలాంటి వాటిలో నటించడం నా తల్లిదండ్రులకు నచ్చదు. అందుకే నో చెప్పాను. అటువంటి సన్నివేశాల్లో నన్ను చూస్తే వాళ్లు ఏమనుకుంటారో అని భయం వేసేది. అది కథలో భాగమేనని మంచి పాత్ర అయినప్పుడు ఈ కారణంగా సినిమాలో వదులుకోలేనని వాళ్లకు వివరించాను. దీంతో అంగీకరించారు. కానీ, ఆ సన్నివేశాలకు నో చెప్పడం కారణంగా ఎన్నో మంచి అవకాశాలు చేజారిపోయాయి' అని మృణాల్ చెప్పారు. ఇటీవల ఆమె ఓ ఆంగ్లమీడియాతో మాట్లాడుతూ కెరీర్ ప్రారంభం రోజులను గుర్తుతెచ్చుకున్నారు. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలోనే ఒక భారీ ప్రాజెక్ట్‌లో తనకు అవకాశం వచ్చిందని.. కొన్ని కారణాల వల్ల దాన్ని వదులుకున్నట్లు చెప్పారు. ఇంటిమేట్ సీన్స్ ఉన్న కారణంగానే ఆ భారీ ప్రాజెక్ట్‌ను మృణాల్ రిజక్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. మృణాల్ చివరగా విజయ్ దేవరకొండతో కలిసి 'ఫ్యామిలీ స్టార్' లో నటించారు. ప్రస్తుతం ఈ చిత్రం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగు, తమిళ భాషల్లో అందుబాటులో ఉంది.

# బాలీవుడ్ స్టార్స్‌తో ఎన్టీఆర్

టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ త్వరలోనే 'వార్2'తో బాలీవుడ్‌లోనూ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా చిత్రీకరణ కోసం ఆయన ముంబయి వెళ్లారు. అక్కడ జరిగే పార్టీలకు కూడా హాజరవుతూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. 28న ఆదివారం బీటౌన్ స్టార్స్ అందరూ కలిసి చేసుకున్న డిన్నర్ పార్టీలో తారక్ మెరిశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ స్టార్స్ రణ్‌బీర్ కపూర్, అలియాభట్, హృతిక్‌రోషన్, కరణ్‌జోహార్‌లు ఏర్పాటు చేసిన పార్టీకు ఎన్టీఆర్ తన భార్యతో కలిసి వెళ్లారు. అక్కడకు వచ్చిన ఫ్యాన్స్‌తో సెల్ఫీలు దిగారు. 'బ్రహ్మాస్త్ర' దర్శకుడు అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతోన్న 'వార్2'లో ఎన్టీఆర్ కూడా కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని యశ్‌రాజ్ స్పై యూనివర్స్ నిర్మిస్తోంది. ఇందులో తారక్ రా ఏజెంట్‌గా కనిపించనున్నారు. ఈ యాక్షన్ సినిమాలో కియారా అడ్వాణీ కథానాయిక. 2025 రిపబ్లిక్ డే సందర్భంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనితో పాటు కొరటాల శివ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర'తోనూ ఎన్టీఆర్ బిజీగా ఉన్నారు. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించున్నారు. ఈ చిత్రం సముద్ర తీర ప్రాంతం నేపథ్యంలో పూర్తిస్థాయి యాక్షన్‌తో రెండు భాగాలుగా అలరించనుంది. మొదటి భాగాన్ని అక్టోబరు 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.



# తండేల్ ఓటిటి రైట్స్ 40కోట్లు

ఒకవైపు సినిమాలతో అలరిస్తూనే ఇటీవల 'దూత' వెబ్‌సిరీస్‌తో మెప్పించారు యువ కథానాయకుడు నాగచైతన్య. ఆయన ప్రధాన పాత్రలో చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'తండేల్' . సాయిపల్లవి కథానాయిక. అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దేశభక్తి అంశాలతో నిండిన రా రస్టిక్ ప్రేమకథతో ఇది తెరకెక్కుతోంది. చైతన్య ఇందులో రాజు అనే మత్స్యకారుడిగా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓటీటీ డీల్ పూర్తయింది. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.40 కోట్లకు ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ మూవీ రైట్స్‌ను దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న 'తండేల్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. థియేట్రికల్ రన్ ముగిసిన తర్వాత నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. సినిమా ప్రారంభానికి ముందు క్షేత్రస్థాయిలో ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకుని, స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు దర్శకుడు చందూ మొండేటి. సినిమా సెట్స్‌పైకి వెళ్లిన తర్వాత షూటింగ్‌ను పరుగులు పెట్టిస్తు న్నారు.



ఎప్పటికప్పుడు అప్‌డేట్స్, స్టిల్స్‌ను చిత్ర బృందం పంచుకుంటోంది. ఇంతకు ముందె ప్పుడూ చేయని సరికొత్త పాత్రలో చైతూ.. సాయిపల్లవి డీగ్లామర్ లుక్స్‌లో కనిపించనున్నారు. కొన్ని రోజుల కిందట హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో నాగచైతన్యపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కించారు. ఇది సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలిచే యాక్షన్ సీక్వెన్స్ అని చిత్రవర్గాలు తెలిపాయి. ప్రముఖ స్టంట్ మాస్టర్ సుప్రీమ్ సుందర్ ఈ ఎపిసోడ్‌కు నేతృత్వం వహించారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూరుస్తున్న 'తండేల్'ను బన్ని వాసు నిర్మిస్తున్నారు.

# ఆ ఒక్కటి అడక్కు ప్రమోషన్స్ మొదలు

అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకత్వం వహించిన ఈ సినిమా మే 3న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో చిత్రంలో నటించిన హీరో హీరోయిన్లతో సినిమా ప్రమోషన్ కార్యక్రమాలలో పాల్గొంటూ టీవీలతో పాటు యూట్యూబ్ ఛానళ్లకు ప్రత్యేక ఇంటర్వ్యూలూ ఇస్తూ బిజీగా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఆ ఒక్కటీ అడక్కు సినిమా అంశాలతో పాటు ఇతర ముఖ్య విషయాలు, సోషల్ మీడియాల్లో వైరల్ అవుతున్న వాటిపై క్లారిటీ ఇచ్చారు. అయితే అల్లరి నరేశ్ జూ.న్టీఆర్ నటిస్తోన్న 'దేవర' సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు గత కొంత కాలంగా నెట్టింట వార్తలు హల్‌చల్ చేస్తుండడంతో ఆ వార్తలపై నరేశ్ మొట్టమొదటి సారి నోరు విప్పి అసలు విషయం చెప్పారు. దేవర సినిమా ఆఫర్ నా వద్దకు రాలేదని, అసలు ఆ విషయమే నాకు తెలియదని అన్నారు.. ఛాన్స్ వస్తే వదులుకోనన్నారు. ఇప్పటికే మహేశ్ బాబుతో మహర్షి, నాగార్జున నా సామిరంగ సినిమాల్లో నటించానని, కథ బాగుంటే ఏ హీరో చిత్రంలోనైనా నటిస్తానని.. ఈ విషయంలో నాకు ఎలాంటి మొహమాటం లేదని స్పష్టం చేశారు. దిలాఉండగా.. సినిమా నేపథ్యం కూడా కథానాయకుడైన గణ (నరేష్) 25 రోజుల్లో పెళ్లి చేసుకోకుంటే జీవితాంతం బ్రహ్మచారిగా ఉండిపోతాడని ఒక పూజారి ద్వారా తెలుసుకుంటాడు. దీంతో అమ్మాయి కోసం వేట మొదలుపెడతారు. అదే సమయంలో గణ ఫరియా అబ్దుల్లాతో ప్రేమలో పడతాడు, ఆమెకు కూడా గణ అంటే ఇష్టం అంటుంది, ఇక నెక్ట్స్ పెళ్లే అని అనుకుంటున్న సమయంలో ఫరియా 'ఆ ఒక్కటీ అడక్కు' అని సున్నితంగా తిరస్కరిస్తుంది. ఇంకేముంది దానితో గణ కథ మళ్ళీ మొదటికి వస్తుంది, అమ్మాయి కోసం వేట మొదలవుతుంది. చివరకు గణ కథ ఏమైంది, ఎటు తిరిగింది అనే విషయాలన్నీ వినోదభరితంగా తెరకెక్కించారు..



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com